

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY







PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి శుక్రవారం 02-09-2022 సంపుటి : 04 సంచిక : 14 పేజీలు : 4 వెల : రూ 3-00

## పని ఫలితం ప్రజలకు చేరితే అదే నాకు సంతోషం: చంద్రబాబు

టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు )తొలిసారి సీఎం పదవి చేపట్టి నేటికి 27 ఏళ్లయ్యింది. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. '27 ఏళ్ల క్రితం మొదలైన మార్పు..ఇప్పుడు ఉత్తమ ఫలితాలనిస్తోంది. పాలకులు చేసిన పనులు చరిత్రలో ఉన్నాయి.. అదే నాకు సంతృప్తి. నేను చేసిన ప్రతిపని ప్రజలు గుర్తుపెట్టుకోవాలని కోరుకోను. పని ఫలితం



ప్రజలకు చేరితే అదే నాకు సంతోషం.' అని పేర్కొన్నారు. పాలకుడికి ఉండాల్సింది విజన్..విద్వేషం కాదు.. 'అమరావతిని ప్రణాళికతో అభివృద్ధి చేసేందుకు ప్రయత్నించాం. పాలకుడికి ఉండాల్సింది విద్వేషం కాదు..విజన్ అని గుర్తించాలి. అమరావతికి వచ్చిన సంస్థలను కొనసాగించినా ఉత్తమ ఫలితాలు వచ్చేవి. జగన్ పాలనలో ఏపీలోని అన్నిరంగాలు, వ్యవస్థలు నాశనమయ్యాయి. రాజకీయం వేరు, అభివృద్ధి వేరు.. నేను అదే ఫాలో అయ్యాను. రాష్ట్ర విభజన వల్ల ఏపీకి జరిగిన నష్టం కంటే..సీఎం జగన్ వల్ల రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరుగుతోంది. ఏపీని పునర్‌నిర్మాణం చేయాల్సిన అవసరం ఉంది.' అని చంద్రబాబు అన్నారుజైలుకు వెళ్లినా జగన్‌కు పరివర్తన రాలేదు.'పార్టీ అభివృద్ధి కోసం కష్టపడేవారికే అవకాశమిస్తాం. పొలిటికల్ ఫైట్‌తో పాటు లీగల్ ఫైట్ కూడా చేయాలి. టీడీపీ వస్తే సంక్షేమ పథకాలు పోతాయంటూ వైసీపీ దుష్ప్రచారం చేస్తుంది. సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది టీడీపీనే. టీడీపీ మళ్లీ అధికారంలోకి వస్తే రెట్టింపు సంక్షేమం. సంక్షేమం గురించి అవగాహన లేనివాళ్లే మాపై విమర్శలు చేస్తున్నారు. సొసైటీ పట్ల మినిమం కమిట్మెంట్ లేని వ్యక్తి.. సీఎం జగన్. ఏపీ ఎంతగా నష్టపోయిందో ఇప్పుడు అంతా చూస్తున్నాం. తప్పులు చేసి జైలుకు వెళ్లినా జగన్‌కు పరివర్తన రాలేదు. అప్పుడు లేపాక్షిలో కమిషన్‌లు తీసుకున్నారు..ఇప్పుడు మొత్తం భూములనే చేజిక్కించుకున్నారు' అని చంద్రబాబు విమర్శించారు.

## సొంత నియోజకవర్గానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. మూడు రోజుల పాటూ పర్యటన




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాలో సొంత నియోజకవర్గ పర్యటనకు వెళుతున్నారు. మూడు రోజులపాటు పర్యటించనున్నారు. పులివెందులలో సెప్టెంబరు 1 నుంచి 3వ వరకు ముఖ్యమంత్రి వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. పులివెందుల నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. అలాగే వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సీఎం జగన్ నివాళులు అర్పించనున్నారు.వైఎస్ జగన్ ఇవాళ మధ్యాహ్నం 2.00 గంటలకు ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి బయలుదేరి 2.20 గంటలకు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి విమానంలో 2.30 గంటలకు బయలుదేరి 3.20 గంటలకు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. మధ్యాహ్నం 3.30 గంటలకు ఇక్కడి నుంచి బయలుదేరి 3.50 గంటలకు వేముల మండలంలోని వేల్పుల వెళతారు.. అక్కడ స్థానిక నాయకులతో మాట్లాడతారు. అక్కడి నుంచి వెళ్లి వేల్పులలోని

**పులివెందుల పర్యటనకు ముఖ్యమంత్రి జగన్**
**మూడు రోజుల పాటూ కొనసాగనున్న పర్యటన**
**అభివృద్ధి పనులకు శ్రీకారం**

సచివాలయ కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తారు. ఆ తర్వాత హెలికాప్టర్‌లో వేంపల్లె మండలంలోని ఇడుపులపాయ గెస్ట్‌హౌస్‌కు చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు.న (శుక్రవారం) ఉదయం 8.50 గంటలకు ఇడుపులపాయలోని వైఎస్సార్ గెస్ట్‌హౌస్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి 9 గంటలకు వైఎస్సార్ ఘాట్‌కు చేరుకుని.. నివాళులర్పించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొంటారు. అనంతరం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 1.30 నుంచి 3 గంటల వరకు, 3.30 నుంచి 5 గంటల వరకు ఇడుపులపాయలో పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తారు. సాయంత్రం గెస్ట్‌హౌస్ చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు.3న ఉదయం 8.50 గంటలకు ఇడుపులపాయ ఎస్టేట్‌లోని గెస్ట్‌హౌస్ నుంచి రోడ్డు మార్గాన బయలుదేరి అక్కడే ఉన్న హెలిప్యాడ్ వద్దకు 9 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 9.15 గంటలకు కడప ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి 9.20 గంటలకు ప్రత్యేక విమానంలో కడప నుంచి బయలుదేరి 10.10 గంటలకు తిరిగి గన్నవరం చేరుకుని.. అక్కడి నుంచి తాడేపల్లి క్యాంప్ కార్యాలయానికి వెళతారు.

## విజయానికి షార్ట్ కట్స్ ఉండవు: ఎంపీ విజయసాయిరెడ్డి



సత్యసాయి జిల్లా: పిల్లల చదువు బాధ్యత నాదే అన్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు. గోరంట్ల బెస్ట్ ఇన్నోవేషన్ ప్రైవేట్ వర్సిటీ స్నాతకోత్సవంలో ఆయనతో పాటు, బీజేపీ నేత రాంమాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, విద్య, వైద్య రంగాలకు సీఎం జగన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నవరత్నాలతో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు."పేదరికంతో ఏ ఒక్కరూ చదువుకు దూరం కాకూడదన్నదే సీఎం వైఎస్ జగన్ ఆశయం. విజయానికి షార్ట్ కట్స్ ఉండవు. కష్టపడితే సక్సెస్ సాధ్యం. ఇంటర్నెట్ యుగంలో విద్యార్థులకు అపార అవకాశాలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవాలని" విజయసాయిరెడ్డి అన్నారు.

## కేఆర్ఎంబీ ఆర్ఎంసీ భేటీ మరోసారి వాయిదా




కృష్ణా నది యాజమాన్య బోర్డు రిజర్వాయర్ల పర్యవేక్షణ కమిటీ సమావేశం మరోసారి వాయిదాపడింది. శుక్రవారం (సెప్టెంబర్ 2న ) జరగాల్సిన సమావేశం.. ఈ నెల 5వ తేదీకి వాయిదా వేసినట్లు అధికారులు తెలిపారు. భేటీ ఆగస్టు చివరి వారంలో జరుగాల్సి ఉండగా.. సెప్టెంబర్ 2వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య కృష్ణా నదీ జలాల భాగస్వామ్యం, శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టు (ఎన్ఎస్‌పీ) పవర్‌హౌస్‌ల నిర్వహణకు పటిష్టమైన యంత్రాంగాన్ని రూపొందించడం, రిజర్వాయర్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడడం తదితర కీలక అంశాలపై బోర్డు సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నది. అలాగే శ్రీశైలం, ఎన్ఎస్‌పీ రిజర్వాయర్ల రూల్ కర్వ్‌ల రూపకల్పనకు సంబంధించి మరో కీలకమైన అంశం కూడా సమావేశంలో చర్చించనున్నట్లు సమాచారం.

## ఏపీ సెక్రటేరియట్‌లో సీపీఎస్ ఉద్యోగుల ఆందోళన




అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎస్ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా ఇవాళ ఆందోళన కార్యక్రమాలు నిర్వహించా రు. నల్లబ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో ఉద్యోగులు ధర్నా చేపట్టారు. ఏపీ సచివాలయంలో సీపీఎస్ ఉద్యోగులు చేపట్టిన ఆందోళనలకు ఓపీఎస్ ఉద్యోగులు సంఘీభావం తెలిపారు.ఏపీ పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ కార్యాలయం వద్ద ఏపీ ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను నిర్వహిం చారు. సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన జగన్ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు దాటిపో వస్తున్నా ఇంకా దాటవేసే దోరణి అవలంభిస్తుండడం విచారకరమన్నారు. కాగా సీపీఎస్ రద్దు కోరుతూ ఇవాళ తలపెట్టిన ఛలో విజయవాడను సెప్టెంబర్ 11వ తేదీకి వాయిదా వేసుకుని విద్రోహ దినంగా పాటిస్తామని ఏపీ ఎన్జీవో నేతలు నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని కూడా ఉద్యోగ సంఘాలు విరమించుకుని నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపాయి.

## ఏపీలో జగన్ విధ్వంస పాలన దుష్ఫలితాలు ప్రారంభమయ్యాయి : లోకేశ్

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అవలంభిస్తున్న విధ్వంస పాలన దుష్ఫలితాల ప్రభావం నేడు స్పష్టంగా కనిపిస్తున్నాయని టీడీపీ నాయకుడు నారా లోకేశ్ ఆరోపించారు. నేరాలు-ఘోరాల గణనీయవృద్ధిలో జగన్ ఏ వన్ నిరూపించుకున్నారని విమర్శించారు. మూడేళ్లలో ఆర్థిక నేరాల కేసులు 9,273కు పెంచడం ఆయన ప్రతిభకు నిదర్శనమని అన్నారు.దేశద్రోహం కేసుల నమోదులో ప్రథమ స్థానంలో నిలిచారని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే దేశద్రోహం కేసులు బనాయిం చారని తెలిపారు. విజనరీ చంద్రబాబు పాలనలో రాష్ట్రాభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ప్రిజనరీ జగన్ పాలనలో నేరాల్లో ప్రథమస్థానం సాధించారని వెల్లడించారు.



## నూజీవీడు ఆర్‌జీయూకేటీలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు జిల్లా నూజివీడు రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నా లజీస్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతూ ఏపీ ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది . 2022-23 విద్యా సంవత్సరానికి గాను రెండేళ్ల పీయూసీ, నాలుగేళ్ల బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు ఏదైనా గుర్తింపు పొందిన బోర్డు లేదా ఇన్‌స్టిట్యూట్ నుంచి మొదటి ప్రయత్నంలోనే పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించి ఉన్న విద్యార్థులు ఈనెల




19వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించింది .దరఖాస్తుల్లో వచ్చిన సర్టిఫికేట్ల వెరిఫికేషన్ సెప్టెంబర్ 27 నుంచి 30 తేదీలోపు కొనసాగుతుందన్నారు. ప్రొవిజనల్ సెలక్షన్ లిస్టు 29న విడుదల చేస్తామని వెల్లడించారు. అక్టోబర్ 17 నుంచి క్లాసులు ప్రారంభమవుతాయని వివరించారు. విద్యార్థులు ఎవరైనా ఆర్జీయూకేటీలో ప్రవేశాలు పొందడానికి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.దరఖాస్తు సమయంలో జనరల్ అభ్యర్థులు రూ.250లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.150లు అప్లికేషన్ ఫీజు చెల్లించవల్సి ఉంటుందన్నారు. అకడమిక్ మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులకు సీటు కేటాయింపు ఉంటుందని తెలిపారు.

## తిరుమలలో కొత్త మోడల్ ఎస్ఎంసీ సబ్-ఎంక్వైరీ కౌంటర్ ప్రారంభం



తిరుమల : తిరుమలలోని రాంబ ప్రాంతంలో టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి కొత్త మోడల్ సబ్-ఎంక్వైరీని ప్రారంభించారు. ఇదే కౌంటర్ తరహాలో మరో 19 సబ్ ఎంక్వైరీ కౌంటర్‌లను పునరుద్ధరించాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. కొత్త కౌంటర్ల ద్వారా భక్తులకు గదులు కేటాయించారు.కొత్త మోడల్ సబ్-ఎంక్వైరీలో 25 మంది యాత్రికులు సీటింగ్ కెపాసిటీని మూడు కౌంటర్లతో కేటాయించారు. లోపలి గోడలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించే దేవతల చిత్రాలతో తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమం లో ఎస్ఈ 2 జగదీశ్వర్ రెడ్డి, డిప్యూటీ ఈవోఆర్ 2 భాస్కర్, ఈఈలు సురేందర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, డీఈ తిరుమల రవిశంకర్ రెడ్డి, వీజీఓలు బాలిరెడ్డి, మనోహార్ తదితరులు పాల్గొన్నారు.

**ఏపీ ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడిగా మల్లాది విష్ణు**

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడిగా మల్లాది విష్ణు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీచేసింది. రెండేండ్ల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. మల్లాది విష్ణు ప్రస్తుతం విజయవాడ సెంట్రల్? ఎమ్మెల్యేగా ఉన్నారు.ఏపీ క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేపట్టినప్పుడు మల్లాది విష్ణుకు మంత్రి పదవి వస్తుందనే ఊహాగానాలు వచ్చాయి. సీనియర్ ఎమ్మెల్యే అయిన మల్లాది విష్ణును జగన్ తన మంత్రివర్గంలో తీసుకుంటున్నారంటూ సామాజిక మాధ్యమాల్లో ఎన్నో వార్తలు వచ్చాయి. అయితే, అవన్నీ పటాపంచలయ్యాయి. తీరా క్యాబినెట్ ఎక్స్‌పాన్షన్‌లో మల్లాది విష్ణుకు మంత్రిపదవి దక్కలేదు.

# సంపాదకీయం

శుక్రవారం 02-09-2022

## బలమైన ఆర్థిక శక్తిగా భారత్

చైనా తన ఇరుగు పొరుగుదేశాలతో సంఘర్షణ వైఖరి కొనసాగించడం మూలంగా ఈ ప్రాంత దేశాల మధ్య శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోంది. ఈ నేపథ్యంలో భారత్, పసిఫిక్ దేశాల మధ్య సంబంధాలు కీలకం కానున్నాయి. ఇటీవల ఏర్పడిన 'క్వాడ్' కూటమి కొంచెం మెరుగైన ఫలితాలు ఇవ్వవచ్చు. ఇదే సమయంలో ఇటీవల ఏర్పడిన ఇండియా, ఇజ్రాయెల్, అమెరికా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (ఐ2యూ2) కొత్త కూటమి మరింత రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాలలో అభివృద్ధి సాధించుటకు బాటలు వేయాలని సమిష్టిగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సౌదీ అరేబియా, ఇజ్రాయెల్ దేశాలలో పర్యటించి, కొన్ని ఒప్పందాలు కుదుర్చుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా సౌదీ అరేబియాతో గ్లోబల్ ఎనర్జీ విషయంలో ప్రాముఖ్యత ఇస్తున్నారు. అంతేకాకుండా, గల్ఫ్ దేశాలకు సైనిక సహకారం, శాస్త్ర సాంకేతిక రంగాలలో అమెరికా సహకారం అందించుటకు అంగీకరించింది. ఇప్పటికే అమెరికా 'బహ్రెయిన్'లో తన ఐదవ 'ఫ్లీట్' ఏర్పాటు చేసింది. జో బైడెన్ ఆధ్వర్యంలో ఇజ్రాయెల్‌లో మొదటి ఐ2యూ2 సమావేశం జరుగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇండియా–పసిఫిక్ ప్రాంతంలో సముద్రయానం, చమురు సరఫరా, అందునా హిందూ మహాసముద్రం చురుకుగా ఉండాలంటే, ఇండియా కీలక పాత్ర పోషించాలని అమెరికా అధ్యక్షుడు జో బైడన్ కోరుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఐ2యూ2 సమావేశం సమావేశాన్ని వాషింగ్టన్‌లో యూఏఈ రాయబారి యూసఫ్ ఆలీ ఒటియాబా ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఇజ్రాయెల్ ప్రధాని యూ లాపిడ్ కూడా హాజరయ్యారు. ఇటీవల కాలంలో భారత్–యూఏఈ సంబంధాలు కూడా బలపడ్డాయి. ఇండియా–సౌదీ అరేబియా సంబంధాలు మెరుగ్గా ఉన్నాయి. ముఖ్యంగా ఆరు అంశాలు వాటర్, ఎనర్జీ, రవాణా, అంతరిక్షం, ఆరోగ్యం, ఆహార భద్రత లలో ఐ2యూ2 దేశాలు మధ్య మంచి అవగాహన కుదుర్చుకునేలా ముందుకు సాగుతున్నారు. ఇది గల్ఫ్ దేశాలకు మరింత అవసరం కూడా. ఇదే సమయంలో గల్ఫ్ దేశాలలో పనిచేస్తున్న భారతీయుల నుంచి ఇండియాకు వచ్చే విదేశీ మారక ద్రవ్యం (రెమిటెన్స్ ) తగ్గుతుంది. ఇది గమనంలోకి తీసుకోవాలి. ఐ2యూ2 లో ప్రధాన అంశం 'ఫుడ్ పార్క్‌ల ఏర్పాటు. దీనిలో భాగంగా భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు, ప్రాజెక్టులు ప్రారంభించడానికి స్థలాలు కేటాయించాలి. భారత వ్యవసాయదారులను సమ్మిళితం చేయాలని కోరుతున్నారు. అమెరికా, ఇజ్రాయెల్ ప్రైవేటు సంస్థలు ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టులు ప్రారంభించడానికి భారతదేశం వీలు కల్పించాలంటున్నారు. ఈ ఫుడ్ పార్క్ ప్రాజెక్టు వలన పశ్చిమాసియా, మిడిల్ ఈస్ట్ వారికి ఆహార భద్రత కలుగుతుంది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ద్వారా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మన భారతదేశంలో రెండు బిలియన్ల అమెరికన్ డాలర్లు పెట్టుబడులు పెట్టి ఫుడ్‌పార్క్ ఏర్పాటు చేయడానికి కదులుతున్నారు. అమెరికా, ఇజ్రాయెల్ సహకారంతో కొత్త శాస్త్ర సాంకేతిక విధానాల ద్వారా ఫ్రెష్ వాటర్, రెన్యువబుల్ ఎనర్జీ ఉపాధి అవకాశాలు కల్పించుటకు అడుగులు వేస్తున్నారు. వ్యవసాయ రంగంతో పాటు ఇతర రంగాల అభివృద్ధికి ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుంది. ఇదే ఇండియాతో అతిపెద్ద 'జాయింట్ కొలాబరేషన్ ప్రాజెక్టు'. దీని వెనుక అరబ్ దేశాలు, ఇజ్రాయెల్, అమెరికా ప్రోత్సాహం ఉంది. వచ్చే సంవత్సరం 2023లో 'కాప్–28' సదస్సు యూఏఈ నిర్వహిస్తుంది. జో బైడెన్ తన పర్యటనలో 5.3 బిలియన్ల అమెరికన్ డాలర్ల సైనిక ఒప్పందాలు యూఏఈ, సౌదీ అరేబియాతో చేసుకున్నారు. ఈ ఐ2యూ2 సదస్సు ద్వారా భారత్‌లో ఈ దేశాలు పెట్టుబడులు పెట్టడం ద్వారా భారతదేశానికే కాకుండా, ఆహార పదార్థాలు సరఫరా గల్ఫ్ దేశాలకు కూడా మరింత ఉపయోగకరంగా ఉంటుంది అని తెలిపారు. మన దేశం నుంచి ఇతర దేశాలకు వెళ్లిన కేరళీయుల ద్వారా ముఖ్యంగా గల్ఫ్ దేశాలు నుంచి ఎక్కువ రెమిటెన్స్ వచ్చేది. ఇటీవల తగ్గుముఖం పట్టింది. 2021లో మన భారతదేశానికి 87 బిలియన్ల అమెరికన్ డాలర్లు రెమిటెన్స్ రాగా, అందులో ఒక్క అమెరికా నుంచే 23 బిలియన్ల అమెరికన్ డాలర్లు వచ్చాయి. యూఏఈ నుంచి 18 బిలియన్ల అమెరికన్ డాలర్లు,సింగపూర్ నుంచి7 బిలియన్ల అమెరికన్ డాలర్లు వచ్చాయి. అదే సమయంలో గల్ఫ్ దేశాలు సౌదీ అరేబియా, కువైట్, ఖతార్ వంటి దేశాలు నుంచి రెమిటెన్స్ తగ్గుతుంది. ఇదే సమయంలో ఖతార్ తన ఇరుగు పొరుగు దేశాలతో ఎక్కువ ప్రాధాన్యత గల దేశంగా మారుతుంది. పాకిస్థాన్, టర్కీ వంటి దేశాల వైపు మొగ్గు చూపుతుంది. ఇటువంటి పరిణామాలు నేపథ్యంలో సౌత్ అరేబియా, ఐ2యూ దేశాలతో సంబంధాలు మెరుగుపరుచుకుని, బలమైన ఆర్థిక శక్తిగా భారత్ ఆవిర్భవించాలని ఆశిద్దాం.

# ముందుకు సాగని బస్టాండ్

కడప, సెప్టెంబర్ 1, జగన్ తనను అఖండ మెజార్టీతో గెలిపిస్తున్న పులివెందుల ప్రజలకు ఏమి చేశారనే ప్రశ్న వస్తే.. మాత్రం జనం నోరెళ్లబెట్టడమే సమాధానంగా ఉంటుంది. అందుకు పులివెందుల బస్టాండ్ ప్రత్యక్ష నిదర్శనం అంటారు. నిజానికి సీఎం సొంత నియోజకవర్గం అంటే అభివృద్ధిలో ఎలా ఉండాలి? మిగతా నియోజకవర్గాలకు ఆదర్శంగా కనిపించాలి. పులివెందులలోని బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు కూర్చునే సౌకర్యం మాట దేవుడెరుగు.. కనీసం నిలబడేందుకు కూడా అవకాశం లేనట్లు ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తుంటారు. 'ఉన్నదీ పోయే.. తెచ్చుకున్నదీ పోయే' అనే తీరులో పులివెందులలో అన్ని హంగులతో కొత్త బస్టాండ్ కట్టేస్తామంటూ గొప్పగా చెప్పిన జగన్ సర్కార్ ఉన్న పాత బస్టాండ్ ను కూలగొట్టేసింది. ఏపీ సీఎంగా జగన్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు అయినప్పటికీ కొత్త బస్టాండ్ ను నిర్మించలేదంటూ సోషల్ మీడియా కోడై కూస్తోంది. పాత బస్టాండ్ ప్రాంతంలో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు.. తీవ్రంగా అవస్థలు పడుతుండడంతో తాత్కాలికంగా తాటాకులతో చిన్న పందిరి వేసినా.. అది ఎండ నుంచి కానీ, వర్షం నుంచి కానీ ఏమాత్రం కాపాడలేకపోతోంది. ఏ కొంచెం గాలి వీచినా దాని టాప్ లేచిపోతోంది. దాంతో పాటు పాత భవనం కూలగొట్టిన బస్టాండ్ ఆవరణలో దుమ్ము ధూళితో జనం ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే.. వారి బాధలు వర్ణనాతీతం. ఏపీ సీఎంగా జగన్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత పులివెందులలో అత్యాధునిక హంగులతో కొత్త బస్టాండ్ నిర్మాణానికి ఒక డిజైన్ ను ప్రభుత్వం రెడీ చేసింది. ఆ డిజైన్ ఓ రంగుల కలలా, గ్రాఫిక్స్ మాయాజాలంలా రూపొందించింది. కానీ సీఎం అయి, మూడేళ్లయినా బస్టాండ్ నిర్మాణం అతీగతీ లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏపీలో అధికార పగ్గాలు చేపట్టి మూడేళ్లు పూర్తయినా.. సొంత నియోజకవర్గం ప్రజలకు బస్టాండ్ కూడా కట్టించలేని జగన్ ఇక ఏపీకి రాజధాని నగరాన్ని అదీ ఒకటి కాదు మూడు ఎలా కట్టగలరు? అంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ట్రోల్ అవుతోంది. టీడీపీ అధినేత చంద్రబాబు సీఎంగా అమరావతి రాజధాని కోసం సిద్ధం చేసిన డిజైన్ ను ప్రతిపక్ష నేతగా జగన్, వైసీపీ నేతలు కూడా దాన్ని 'గ్రాఫిక్స్ మాయాజాలం' అంటూ విమర్శించిన విషయం తెలిసిందే. అయితే.. ఇప్పుడు పులివెందుల కొత్త బస్టాండ్ విషయంలో జగన్ చేసింది గ్రాఫిక్స్ మాయాజాలం కాక మరేమిటనే ప్రశ్న పలువురి నుంచి వస్తోంది. సొంత నియోజకవర్గంలో బస్టాండ్ డిజైన్ ను కూడా గ్రాఫిక్స్ మాయాజాలంగానే భావించి, దాని నిర్మాణాన్ని గాలికి వదిలేశారంటూ నెటిజన్లు సీఎం జగన్ ను ఓ రేంజ్ లో ట్రోల్ చేస్తున్నారు. సీఎం సొంత నియోజకవర్గంలో పులివెందులలో తాటాకు బస్టాండే ప్రయాణీకులకు గతి అంటూ సోషల్ మీడియా వెక్కిరిస్తోంది. ఒక పక్కన పులివెందులలో పాత బస్టాండ్ కూలగొట్టి, తాటాకులతో వేసిన బస్టాండ్ ఆవరణను, మరో పక్కన ప్రతిపక్ష నేత చంద్రబాబు సొంత నియోజకవర్గంలో కుప్పంలో నిర్మించిన శాశ్వత బస్టాండ్ ఫొటోలను నెటిజన్లు సోషల్ మీడియా షేర్ చేస్తూ ఓ రేంజ్ లో విమర్శలు కురిపిస్తున్నారు. అభివృద్ధి అంటే ఏంటో కుప్పం బస్టాండ్ ను చూసి అయినా జగన్ నేర్చుకోవాలని హితవు పలుకుతున్నారు. ప్రజా రాజధాని సంగతి దేవుడెరుగు.. సొంత నియోజకవర్గంలో బస్టాండ్ కూడా నిర్మించలేని వ్యక్తి రాష్ట్రానికి సీఎం అవడం దురదృష్టకరం అంటూ వ్యాఖ్యానిస్తున్నారు. వైఎస్ కుటుంబానికి పెట్టని కోట పులివెందుల అభివృద్ధిని పట్టించుకోని జగన్ ఈ సారి వచ్చే ఎన్నికల్లో ఏపీలో 175కు 175 అసెంబ్లీ స్థానాలూ గెలుస్తామని జగన్ చెప్పడంలో అతి అనిపించడం లేదా? అంటున్నారు.

# ఏడు నియోజవర్గాలపై గురి

విజయవాడ, సెప్టెంబర్ 1, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వచ్చే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. శాసనసభ ఎన్నికలతో పాటు పార్లమెంటు ఎన్నికల్లో ఈసారి పార్టీ అభ్యర్థులు గెలిచి తీరాలన్న ధృఢ సంకల్పంతో ఉన్నారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా ఆయన కొంత ఇబ్బంది పడ్డారు. తనను ఎవరూ కేర్ చేయడం లేదన్న భావనలో ఉన్నారు. అందుకే బలహీనంగా ఉన్న పార్లమెంటు నియోజకవర్గాలలో బలమైన అభ్యర్థులను ఈసారి బరిలోకి దింపేందుకు రెడీ అవుతున్నారు. ఇటు ఆర్థికంగానూ, అటు సామాజిక పరంగానూ అభ్యర్థులను అన్వేషణలో ఉన్నారు. జాతీయ స్థాయిలో తన పేరుతో పాటు పార్టీని దేశవ్యాప్తంగా గుర్తించేలా చర్యలు ప్రారంభించారు. ఏడు పార్లమెంటు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ బలహీనంగా ఉంది. ఇక్కడ రెండు దశాబ్దాల నుంచి గెలుపు అనేది టీడీపీకి దక్కకుండా పోతుంది. అందుకు అభ్యర్థుల ఎంపికతో పాటు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల మధ్య సమన్వయ లేమి అని చంద్రబాబు గుర్తించారు. ఈసారి అలాంటి పొరపాట్లు లేకుండా చూసుకునేందుకు ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించారు. కొన్ని నియోజకవర్గాల్లో క్రాస్ ఓటింగ్ కారణంగా ఎమ్మెల్యే అభ్యర్థులు గెలిచినా, పార్లమెంటు సభ్యులు మాత్రం ఓడిపోవడాన్ని గుర్తించారు. పార్లమెంటు సభ్యులు తగినంత మంది లేకపోవడంతో చంద్రబాబు జాతీయ స్థాయిలో గుర్తింపు కోల్పోతున్నారు. ఎక్కువ మంది ఎంపీలు ఉంటే జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుంది. 1999 ప్రాంతంలో తగినన్ని ఎంపీ స్థానాలు ఉండబట్టే జాతీయ స్థాయిలో ఆయన రాణించారు. కానీ రాష్ట్ర విభజన తర్వాత గత ఎన్నికల్లో కేవలం మూడు స్థానాల్లోనే విజయం సాధించడంతో అసలు పట్టించుకోవడం మానేశారు. అదే ఆయనను వేధిస్తుంది. అందుకే ఈసారి ఏడు నియోజకవర్గాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని చంద్రబాబు నిర్ణయించారు. . రాజంపేట పార్లమెంటులో టీడీపి 1999లో గెలిచింది. ఆ తర్వాత గెలుపు లేదు. 1984లో పాలకొండ్రాయుడు. 1999లో గునిపాటి రామయ్య టీడీపి నుంచి విజయం సాధించారు. ఆ తర్వాత రాజంపేట టీడీపీకి దక్కలేదు. కాంగ్రెస్, వైసీపీలే విజయం సాధిస్తున్నాయి. కడప పార్లెమెంటును 1984లో మాత్రమే టీడీపీ గెలిచింది. అప్పుడు డీఎన్‌రెడ్డి గెలిచారు. ఆ తర్వాత గెలుపు ఊసే లేదు. తిరుపతి పార్లమెంటులోనూ 1998 లో చింతామోహన్ టీడీపీ నుంచి విజయం సాధించారు. ఇక అక్కడ టీడీపీ జెండా ఎగరలేదు. ఎమ్మెల్యే స్థానాలు గెలుస్తున్నా ఎంపీ స్థానం మాత్రం దక్కడం లేదు. వర్షం బయట పెట్టిన ఊహించని నిజం గెలుపు కోసం... కర్నూలు పార్లమెంటులోనూ టీడీపీ రెండుసార్లు మాత్రమే గెలిచింది. 1999లో కేఈ కృష్ణమూర్తి గెలిచారు. ఆ తర్వాత గెలిచింది లేదు. నంద్యాల పార్లమెంటు కూడా అదే పరిస్థితి 1999లోనూ టీడీపీకి చివరి గెలుపు. ఇక నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గంలో 1984,1999లో మాత్రమే టీడీపీ విజయం సాధించింది. 1984లో పనల పెంచలయ్య, 1999లో రాజేశ్వరమ్మ గెలిచారు. ఇక అంతే అక్కడ టీడీపీ జాడే లేదు. ఒంగోలు పార్లమెంటునూ 1999లో చివరిసారి టీడీపీ విజయం సాధించింది. ఈ ఏడు పార్లమెంటు నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నిర్ణయించారు. బలమైన అభ్యర్థులతో పాటు ఎమ్మెల్యేలకు వచ్చిన ఓట్లే ఎంపీ అభ్యర్థులకు పడేలా చూసేందుకు ఈసారి ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిసైడ్ అయ్యారు.

# డేటింగ్ ఉచ్చులో యువత

కర్నూలు, సెప్టెంబర్ 1, (న్యూస్ పల్స్)ఆధునిక యుగంలో అందరి చేతిలో స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయి. షాపింగ్ నుంచి బ్యాంకింగ్ వరకూ లావాదేవీలన్నీ మొబైల్ ద్వారా ఆన్‌లైన్‌లోనే చేస్తున్నారు. ఇందులో అతిపెద్ద మోసం 'ఆన్‌లైన్ డేటింగ్'! ప్రపంచవ్యాప్తంగా ఏడాదిలో 302 మిలియన్ డాలర్లు ఈ డేటింగ్ వల్ల నష్టపోతున్నారని ఎఫ్‌టీసీ(ఫెడరల్ ట్రేడ్ కమిషన్) గణాంకాలు చెబుతున్నాయి. దీన్నిబట్టే ఇది ఏ స్థాయి కుంభకోణమో ఇట్టే తెలుస్తోంది. అధికంగా ఉండి, స్మార్ట్‌ఫోన్లను ప్రపంచంలో అత్యధికంగా వాడే ఇండియా, చైనాకే ఎక్కువ నష్టం వాటిల్లుతోంది. ఇండియాలో ఏడాదిలో ఏకంగా రూ.50 వేల కోట్లకుపైగా నష్టం వాటిల్లిందని అంచనా. కర్నూలు, నంద్యాల జిల్లాలో 2019 నుంచి ఇప్పటి వరకు 1,637మంది బాధితులు రూ.8.77కోట్లు నష్టపోయారు. వీరంతా విధిలేక ఫిర్యాదు చేసిన వారే. భయంతో, పరువు పోతుందని పోలీసులను ఆశ్రయించనివారు వేలల్లో ఉంటారు. వీరు కనీసం రూ.వందకోట్లు నష్టపోయి ఉంటారు. ఆన్‌లైన్ బుకింగ్‌లో మరొక పద్ధతి ఉంది. డేటింగ్ సైట్ తెరవగానే అందులో పేరు, జెండర్, మెయిల్ ఐడీ వివరాలు ఎంటర్ చేయాలి. ఈ వెబ్‌సైట్‌లలోకి వెళితే ఉద్యోగానికి దరఖాస్తు చేసినట్లు మొత్తం వివరాలు ఆన్‌లైన్లో నమోదు చేయాలి. ఇందులో జెండర్, వయస్సు ఆధారంగా ప్రొఫైల్స్ ఉంటాయి. ఏ వయస్సు వారికి ఎంత వయస్సు ఉన్నవారు కావాలి? అమ్మాయి ఇన్‌కాల్ లేదా ఔట్‌కాల్ అనే ఆప్షన్ ఉంటుంది. అన్నీ పూర్తి చేసి అడ్వాన్స్‌గా డబ్బులు చెల్లించిన తర్వాత ఫోన్ నంబర్ పనిచేయదు. ఇలా 80 శాతం సైట్లు అడ్వాన్స్ పేరుతో నగదును బదిలీ చేయించుకుని ఆపై నంబర్ బ్లాక్ చేస్తారు. డేటింగ్‌సైట్లలో కొందరు ఆన్‌లైన్ వ్యభిచారం నిర్వహిస్తున్నారు. వీరు తెలుగులో మాట్లాడతారు. ఫొటోలు పంపాలంటే అడ్వాన్స్‌గా రూ. వెయ్యి ఫోన్‌పేలో పంపాలి. ఆపై ఓ వ్యక్తి ఫోన్ చేసి అడ్రస్ చెబుతారు. అక్కడకు వెళితే తీసుకెళతారు. అక్కడ ఫోన్‌లో మాట్లాడుకున్న డబ్బులు ఫోన్‌పేలోనే చెల్లించాలి. ఆపై అమ్మాయిలను చూపిస్తారు. ఆపై మళ్లీరేటు చెబుతారు. 'అదేంటి? మాట్లాడుకున్న డబ్బులు చెల్లించాను కదా?' అని అడిగితే 'అది ఎస్కార్ట్‌చార్జ్(మీడియేటర్). ఇక్కడ మేడం(కాల్‌గర్ల్)కు ఇవ్వాలి? లేకపోతే వెళ్లండి? అని తేల్చేస్తారు. ఎలాగూ డబ్బు పోయిందని మరికొంత చెల్లిస్తారు. ఇలా హైటెక్ వ్యభిచారం నడుస్తోంది. ఎక్కువగా నార్త్ ఇండియా నుంచి పిలిపిస్తారు. కలకత్తా, డార్జిలింగ్, మణిపూర్, నాగాలాండ్, ముంబయి, గుజరాత్, ఉత్తరప్రదేశ్ నుంచి యువతులు వస్తుంటారు. ఇన్‌కాల్, ఔట్ కాల్ సర్వీసు పేరుతో వారు హోటల్ లేదంటే పర్సనల్ రూంకు వచ్చే ఏర్పాటును 'ఎస్కార్ట్స్'(మధ్యవర్తులు) చేస్తారు. నొయిడా,

### టూ టైర్ సిటీస్ లో రోమాన్స్ స్కామ్

గుర్గావ్, బిహార్, గుజరాత్, కలకత్తా నుంచి ఎక్కువగా డేటింగ్ నడుస్తోంది. మొబైల్స్‌కు వారే ఫోన్ చేస్తారు. డేటింగ్ తీరుతెన్నులు వివరిస్తారు. మీ ప్రాంతం ఏది? అని అడిగి, ఆ సిటీలోని కొన్ని ప్రాంతాల పేర్లు చెబుతారు. అక్కడ కొంతమంది మేడమ్స్ ఉన్నారని, మెంబర్‌షిప్ తీసుకుంటే వారి నంబర్లు ఇస్తామని, వారితో ఫోన్‌లో మాట్లాడి రిలేషన్ చేయొచ్చని ముగ్గులోకి దించుతారు. మూడు నెలలు, ఆరు నెలలు, ఏడాది మెంబర్‌షిప్‌లు ఉంటాయి. మూడు నెలలకు రూ.3,500, ఆరు నెలలకు రూ. 5 వేలు, ఏడాదికి రూ.7వేలు ఫీజు తీసుకుంటారు. డబ్బులు చెల్లించిన తర్వాత ఈ నంబర్లు కూడా పనిచేయవు. గూగుల్‌లోకి వెళ్లి 'ఆన్‌లైన్ డేటింగ్' అని టైప్ చేస్తే సైట్లు కన్పిస్తాయి. వీటితో పాటు ప్రాంతాన్ని బట్టి 'కాల్‌గర్ల్స్ మొబైల్ నంబర్స్ ఇన్ కర్నూలు' అని టైప్ చేస్తే ఫోన్ నంబర్లు ఉన్నాయి. ఫోన్ చేస్తే రేటు, ఇతర వివరాలు వివరిస్తారు. రేటు కుదిరాక వాట్సాప్‌లో 'హాయ్' అని టైప్ చేస్తే ఫొటోలు పంపిస్తారు. ఫొటోను బట్టి రేటు ఫిక్స్ చేస్తారు. అందులో కొంత మొత్తాన్ని అడ్వాన్స్‌గా ఆన్‌లైన్‌లో చెల్లించాలి. సమయాన్ని బట్టి రేటు నిర్ణయిస్తారు. 'షార్ట్ టైమ్'(గంట), మూడు గంటలు, ఫుల్‌నైట్ అని మూడు రకాలు డీల్స్ ఉంటాయి. ఈ వివరాలు వాట్సాప్‌కు పంపిస్తారు. ఇందులో షార్ట్ టైంకు రూ.3వేల నుంచి రూ.5వేల వరకు, మూడు గంటలైతే రూ.7వేల నుంచి రూ. 10వేల వరకు, ఫుల్‌నైట్‌కు రూ.10వేల నుంచి రూ.15వేల వరకు నిర్ణయిస్తారు. సైట్లను బట్టి రేట్లలో తేడాలు ఉన్నాయి. అడ్వాన్స్‌గా కొంత మొత్తాన్ని ఫోన్‌పే ద్వారా చెల్లించాలి. డబ్బు పంపిన తర్వాత ఫోన్ పనిచేయదు. నంబర్‌ను బ్లాక్ చేస్తారు. ఈ తరహా నేరాలను 'రొమాన్స్ స్కామ్స్' 'హనీట్రాప్'గా పోలీసులు పరిగణిస్తారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడానికి ఇష్టపడరు. దీంతో పోలీసులు సైబర్ మిత్ర, పోలీసు వాట్సాప్ నంబర్‌కు ఫిర్యాదు చేసే అవకాశం ఇచ్చారు. డీజీ ఆఫీసు నుంచి ఈ ఫిర్యాదులను మానిటర్ చేస్తారు. వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతారు. ఈ తరహా నమోదైన కేసుల ఆధారంగా కర్నూలు జిల్లా పోలీసులు ఫోన్‌పే, గూగుల్‌పే వివరాలతో ఆ ప్రాంతాలకు వెళ్లారు. వివరాలు ఆరా తీస్తే ఈ తతంగానికి ఏమాత్రం సంబంధం లేని వ్యక్తుల వివరాలు తెలుస్తున్నాయి. ఆధార్, బ్యాంక్ ఐడీలు వారికి తెలీకుండానే వారి ఐడీలతో ఫేక్ అకౌంట్లు సృష్టించారు. ఉత్తరప్రదేశ్ కేంద్రంగా ఇలాంటి మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు.

# తాజా మాజీలలో ఆందోళన

విజయవాడ, సెప్టెంబర్ 1, ఈ ఏడాది ఏప్రిల్‌లో కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ చేపట్టారు. అప్పటి వరకు మంత్రులుగా ఉన్నకొందరు మాజీలు అయ్యారు. తిరిగి ఎమ్మెల్యే పాత్రకే పరిమితం. ఆ సమయంలో మాజీలకు ఊరట కల్పించేలా కొన్ని ప్రకటనలు చేసింది అధికారపార్టీ. అందులో ప్రధానమైంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి బోర్డు ఏర్పాటు. కేబినెట్ ర్యాంక్ హోదా కలిగిన ఆ పోస్టును కొడాలి నానికి ఇస్తారని ప్రచారం జరిగింది. కమ్మ సామాజికవర్గానికి మంత్రివర్గంలో ప్రాధాన్యం లేకపోవడంతో.. అలా సర్దుబాటు చేస్తున్నారని చర్చ సాగింది. ఇప్పటికి నాలుగు నెలలు గడిచిపోయింది. రాష్ట్ర అభివృద్ధి బోర్డు ఏర్పాటు ముందుకు కదలలేదు. దీనికి మెలిక పడిందని.. ఆయనే కారణమని పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోందట. సీఎం జగన్ పట్ల వీర విధేయత చూపించే నేతల్లో కొడాలి నాని ఒకరు. అలాంటి నాయకుడిని మంత్రి పదవి నుంచి తప్పించి.. సాధారణ ఎమ్మెల్యేగా పరిమితం చేయడంపై పార్టీ వర్గాల్లోనే అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయట. వాటిని పరిగణనలోకి తీసుకునే ఏపీ స్టేట్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది ప్రభుత్వం. రాష్ట్రంలో పునర్విభజన తర్వాత జిల్లాల సంఖ్య పెరిగింది. రాష్ట్ర అభివృద్ధి బోర్డే కొలువు దీరితే.. వెనువెంటనే జిల్లా అభివృద్ధి బోర్డులు కొలిక్కి వస్తాయని అనుకున్నారు. మాజీ మంత్రులకు జిల్లా అభివృద్ధి బోర్డు బాధ్యతలు అప్పగిస్తారని.. తద్వారా ప్రొటోకాల్ సమస్య కూడా ఉత్పన్నం కాదని భావించాయి పార్టీ వర్గాలు. ఈ బోర్డులు, మండళ్ల విధి విధానాలు, స్వరూపం ఏంటో, ఎంత మందితో కూర్పు ఉంటుందో స్పష్టత లేదు. అన్నీ ప్రకటనలు.. చర్చల్లోనే ఉండిపోయాయి. దీనికి మాజీ మంత్రి కొడాలి నాని కారణమని పార్టీలో ప్రచారం జరుగుతోందట. ముందు నుంచీ రాష్ట్ర అభివృద్ధి మండలి ఛైర్మన్ పదవి పట్ల ఆయనకు ఆసక్తి లేదట. అయితే మంత్రి పదవి.. లేదంటే ఎమ్మెల్యే గిరి అనే ఈక్వేషన్‌తోనే కొడాలి నాని వెళ్తున్నారు. ఆ విషయాన్ని మంత్రి పదవి పోయాక స్వయంగా ఆయనే చెప్పారు. తనను మాజీ మంత్రి అని పిలవొద్దని.. గుడివాడ ఎమ్మెల్యేగానే చూడాలని స్పష్టం చేశారు. కొడాలి నాని ఎంచుకున్న ఈ వైఖరి కారణంగానే ఏపీ అభివృద్ధి మండలి ఏర్పాటు కొలిక్కి రాలేదని పార్టీ వర్గాల అభిప్రాయంగా ఉందట. దాంతో జిల్లాల్లో బోర్డుల ఏర్పాటుకు ఎసరొచ్చిందని భావిస్తున్నారట. రాష్ట్ర బోర్డే ఏర్పాటు కాకపోతే.. జిల్లా బోర్డులు ఎక్కడి నుంచి వస్తాయనేది ప్రశ్న. ఈ విషయం బయటకు చెప్పుకోకపోయినా.. ఆ పదవి ఆశిస్తోన్న మాజీ మంత్రులు లోలోన ఆవేదన చెందుతున్నారట. ఆ పదవేదో వస్తే కాస్త ప్రొటోకాల్ అయినా దక్కుతుంది.. సమావేశాల్లో మళ్లీ దయాస్ ఎక్కొచ్చు అని నాలుగు నెలల నుంచి లెక్కలేసుకుంటూనే ఉన్నారట మరి.. ఈమెలికఎప్పుడు వీడుతుందో.. బోర్డు ఏర్పడుతుందో లేదో.. మాజీలకు కొత్త పదవులు వస్తాయో లేదో చూడాలి.

# ప్రభుత్వాస్పత్రుల ఉద్యోగులకు జాబ్‌చార్ట్

రాజమండ్రి, సెప్టెంబర్ 1, ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు అనేక సంస్కరణలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు మరో అడుగు ముందుకేసి వాటికి మరింత పదును పెడుతోంది. నాడు?నేడు కింద ఇప్పటికే రూ.16వేల కోట్లతో 16 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుతో పాటు, ప్రస్తుతమున్న ఆస్పత్రుల్లో పెద్దఎత్తున మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్న విషయం తెలిసిందే. అలాగే, 40 వేలకు పైగా పోస్టుల భర్తీని చేపట్టారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం ఇన్ని చర్యలు తీసుకున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఇంకా పలు సమస్యలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో వాటి పరిష్కారానికి ప్రణాళికలు రచిస్తున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వాస్పత్రుల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మార్పులు, చేర్పులు చేస్తూ నిర్దేశిత జాబ్‌చార్ట్‌ను రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా బోధనాస్పత్రులపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 ప్రభుత్వ వైద్య కళాశాలలున్నాయి. వీటికి అనుబంధంగా బోధనాస్పత్రులు నడుస్తున్నాయి. స్పెషలిస్టు వైద్య సేవల కోసం రోజూ వేలాది మంది రోగులు ఇక్కడకు వస్తుంటారు. ప్రభుత్వం ఎన్ని చేస్తున్నా బోధనాస్పత్రుల నిర్వహణ, పర్యవేక్షణ, వసతులు, అందుబాటులో వైద్యులు?సిబ్బంది తదితర అంశాల్లో లోటుపాట్లు ఎదురవుతూనే ఉన్నాయి. వీటిని చక్కదిద్దడం కోసం ఆస్పత్రి నిర్వహణ, పర్యవేక్షణ విధుల్లో అసిస్టెంట్ డైరెక్టర్/డిప్యూటి డైరెక్టర్‌లు, ఏఓలను భాగస్వామ్యం చేస్తూ జాబ్‌చార్ట్ సిద్ధంచేస్తున్నారు. వీరిని భాగస్వామ్యులు చేయడం ద్వారా పేషెంట్ కేర్, క్లినికల్ కార్యకలాపాలపై సూపరింటెండెంట్‌లు, ఆర్ఎంఓలు దృష్టి కేంద్రీకరించేలా చర్యలు చేపడుతున్నారు. మరోవైపు.. వైద్య, ఆరోగ్య శాఖలోని డీఎంఈ విభాగంలో బయోమెట్రిక్ హాజరు విధానం ఇంకా గాడినపడలేదు. ఈ విభాగంలో 15 వేల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. అయితే, ఇటీవల వరకూ చాలామంది ఉద్యోగులు బయోమెట్రిక్ హాజరువేయడంలో ఎన్‌రోల్ కాలేదు. ఈ నేపథ్యంలో.. డీఎంఈ కార్యాలయంలో ఓ ప్రత్యేక సెల్‌ను ఏర్పాటుచేసి ఉన్నతాధికారులు బయోమెట్రిక్ హాజరును పర్యవేక్షిస్తున్నారు.. ఇటీవల కాలంలో ఆస్పత్రుల్లోని సెక్యూరిటీ, శానిటేషన్, పెస్టిసైడ్ కంట్రోల్ కార్మికులను కాంట్రాక్టర్లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచడంలేదన్న ఫిర్యాదులు అధికారులు, వైద్యశాఖ మంత్రికి అందాయి. దీంతో.. వీరికి కూడా ఫేషియల్ రికగ్నిషన్ హాజరును అమలుచేయనున్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది తరహాలో శానిటేషన్, పెస్టిసైడ్ కంట్రోల్, సెక్యూరిటీ ఉద్యోగుల నుంచి రోజూ ఫేషియల్ రికగ్నిషన్ హాజరుకు చర్యలు తీసుకుంటున్నారు. వీరందరి వివరాలు సేకరించి అంతా ఎన్‌రోల్ అయ్యారో లేదో అన్నది పర్యవేక్షిస్తున్నారు. ఆస్పత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం. ఇందులో భాగంగా ఆస్పత్రుల నిర్వహణ, పర్యవేక్షణలో ప్రస్తుతమున్న లోపాలను సరిదిద్దుతున్నాం.

# భార్యను హతమార్చిన భర్త

మదనపల్లె అన్నమయ్య జిల్లా మదనపల్లె ఒకటవ పట్టణ పోలీస్ స్టేషను పరిధిలో వివాహిత హత్య జరిగింది. పట్టణ శివారు ప్రాంతం నక్కలదిన్నె ప్రాంతంలో నివాసం ఉంటున్న బుక్యా మునిరెడ్డినాయక్, భార్య శాంతమ్మ(32) కూలిపనులు చేసుకుని జీవనం సాగించేవారు. భార్యాభర్తలు ఇద్దరూ మద్యం సేవించేవారు. ఈ క్రమంలో బుధవారం వినాయక చవితి పండుగ రోజున భార్యాభర్తలు ఇద్దరూ మద్యం సేవించి ఘర్షణ పడ్డారు. దీంతో కోపోద్రిక్తుడైన భర్త బండరోకలితో భార్య శాంతమ్మ తలపై దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే దుర్మరణం చెందింది. భర్త మునిరెడ్డినాయక్ పోలీసులకు లొంగిపోయాడు. వీరికి కుమార్తె, కుమారుడు సంతానం. సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు

నెల్లూరు, సెప్టెంబర్ 1, వచ్చే ఎన్నికల్లో తప్పకుండా నేనే పోటీచేస్తానని ప్రచారం చేసుకుంటున్న పెద్దోడిని కాదని బుజ్జగించి పక్కంటి వాళ్లబ్బాయిని ఒకే అనిపించారు. సాయంత్రానికల్లా పోటీలో ఫలానావారి అబ్బాయిపోటీ చేస్తు న్నాడని తెలుసుకుని పెద్దోడు పట్టుపట్టాడు. ఈ ఇంటాయన తలపట్టుకున్నాడు. ఒకడు మొండికేసాడు, రెండోవాడిని తెచ్చిపెట్టుకుని ఆశలు కల్పించిన పెద్దాయన భగవాన్ ఈ దుస్థితి పగవాడికి కూడా రాకూడదనుకున్నాడు. చిత్రమేమంటే సరిగ్గా ఇలాంటి సీన్ ఇపుడు వైసీపీలో ఈస్ట్ మన్ కలర్ లో కనిపిస్తోంది. మంగళగిరి ఎన్నికల విషయంలో వైసీపీ పెద్ద సమస్యనే ఎదుర్కొంటోంది. మంగళగిరిలో తెలుగు దేశం నుంచి నారా లోకేష్ పోటీచేయడం కన్ఫర్మ్ అయిన నేపథ్యంలో ఆయనను దీటుగా ఢీకొని గెలిచే అభ్యర్థిని రంగంలోనికి దించాలని వైసీపీ అధినేత జగన్ భావించారు. అనేక వ్యూహాలు, చదరంగపుటెత్తుల తర్వాత గాలం వేసి మరీ గంజి చిరంజీవిని తెలుగుదేవం పార్టీ నుంచి వైసీపీలోకి లాక్కున్నారు. చిరంజీవిని తమ అభ్యర్థిగా నిలబెడితే సత్ఫలితం వస్తుందని జగన్ విశ్వసిస్తున్నారు. మంగళగిరిలో బీసీ ఓటర్లు అత్యధికంగా ఉన్నారు కనుక బీసీ అభ్యర్థికే అవకాశాలుంటాయనీ, అందుకే గంజి చిరంజీవి లోకేష్ కు దీటైన అభ్యర్థి అవుతారనీ జగన్ భావించారు. అందుకే అక్కడ సిట్టింగ్ గా ఉన్న ఆళ్ల రామకృష్ణారెడ్డి ని బుజ్జగించి ఒప్పించి మరీ చిరంజీవిని పార్టీలోకి లాక్కున్నారు. ఇంత వరకూ బానే ఉంది కానీ , అయితే ఎంత బీసీలకు చెందినవాడయినప్పటికీ చిరంజీవి ఇదే మంగళగిరిలో 2014లో టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి పరాజయం పాలయ్యారు. తెలుగుదేశం వేవ్ లోనే గెలవలేక చతికిల బడ్డారు. అప్పుడే జనం తిరస్కరించిన అభ్యర్థిని ఇపుడు నిలబెట్టడం వల్ల పార్టీ ఏమాత్రం ప్రయో జనం పొందుతుందన్న అనుమానాలు తలెత్తాయి. అయితే ప్రస్తుతం బీసీ ఓటర్ల ప్రాధాన్యతను లెక్కలోకి తీసుకుంటే ఆళ్ల కంటే చిరంజీవి బెటర్ అని జగన్ నమ్మారు. అందుకే గాలం వేసి మరీ తెలుగుదేశం నుంచి వైసీపీలోకి గంజి చిరంజీవిని తెచ్చుకున్నారు. అంతే కాదు ఆయనకు కించిత్ ఇబ్బందీ లేకుండా చూసుకుంటామని అనేక హామీలు ఇచ్చారు. అంటే పోటీలో నిలబడటం వరకే చిరంజీవి వంతు, ఖర్చు తదితర వ్యవహారాలన్నీవైసీపీయే చూసుకుంటుందన్న భరోసా ఇచ్చిన తర్వాతనే

# ఆర్కే... చిరంజీవి...

చిరంజీవి చిర్నవ్వుతో వైసీపీ పంచన చేరారన్నది ప్రచారంలో ఉంది. మంగళగిరి సీటు, అందునా నారా లోకేష్‌ను ఓడించడం.. ఈ రెండు వైసీపీకి అత్యంత ప్రాధాన్య అంశా లుగా మారాయి. మంగళగిరిలో బీసీ ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉంది. లోకేష్ తన చిరకాల శతృవు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సుపుత్రుడు. కనుక లోకేష్ పై విజయం సాధించడం ఒక్క టే జగన్ లక్ష్యంగానూ మారిందనాలి. కానీ టీడీపీ మాత్రం మంగళగిరిలో విజయఢంకా మోగించేది నారావారి అబ్బాయే అన్న ధీమాతో ఉంది. ఇటీవలి కాలంలో రాష్ట్ర రాజకీయ వాతావరణంలో వచ్చిన మార్పులు, ప్రజలు వైసీపీ మీద పెంచుకున్న ఆగ్రహం తప్పకుండా లోకేష్‌కు ప్లస్ గా మారను న్నా యి. పథకాలు, హామీలు అన్నీ నీరుగారాయి, ఏకంగా జగన్ మాటను కూడా ప్రజలు తిరస్కరిస్తు న్నారు, ప్రశ్నిస్తున్నారు. తాజాగా ఉపాధ్యాయుల సమస్య ఆయనకు తలభారంగానే మారింది. ఆచి తూచి అడుగులు వేయాల్సిన సమయంలో దూకుడుగా, అనాలోచితంగా తీసుకున్న నిర్ణయాలు ఇపుడు మరింత ఇబ్బందికరంగా మారాయి. అసలే అవమానపు తలనొప్పులతో ఇబ్బందిపడుతున్న జగన్ కు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆళ్ల మరో శిరోభారం పెట్టాడు. అసలు లోకేష్ మీద పోటీ చేయడానికి, గెలవడానికి మంగళగిరిలో తనను మించినవాడు లేడని తానే ఈ సారి పోటీలో నిలుస్తానని తెరమీదకి మొదటి కృష్ణుడిలా రంగప్రవేశం చేసేశారు. తనపై గతంలో ఓడిపోయిన చిరంజీవికి పార్టీ టిక్కెట్ ఇవ్వడమేమిటి, తనను తెర వెనక్కి వెళ్లమని, ప్రచారం చేయమని అడగడమేమిటని ఆగ్రహిస్త?న్నారు. చిరంజీవి కేవలం టీడీపీ నుంచి వచ్చేడన్న ప్రాధాన్యత తప్ప మంగళగిరిలో ఆయనకేమీ ఫాలోయింగ్ లేదన్నది ఆళ్ల వాదన. చిరంజీవిని పార్టీవారు ఎంతో సత్కరించి ఆయనకు టికె ట్ ఇస్తామంటున్న సమయంలో కూడా ఆళ్ల మీడియాతో అబ్బే అదేమీ లేదు, మంగళగిరిలో పోటీ చేసేది తానే అని చెబుతున్నారు.ఏది వాస్తవం, ఎవరిది భ్రమా అనేది ఇపుడు జగన్ తేల్చాల్సి ఉంది. మంగళగిరి లాంటి హాట్ సీట్ విషయంలో వైసీపీలో ఇంత గందరగోళం నెలకొని ఉండటమే ఆ పార్టీ బలహీనతకు దర్పణం పడుతోందని పరిశీలకులు అంటున్నారు. ఎంత మంది పార్టీలోకి వచ్చి చేరినా తానే మంగళగిరిలో పోటీ చేస్తానని లోకేష్‌ను ఓడించే సత్తా తనకే ఉం దని ఆళ్ల చెప్పుకుంటున్నారు. ఈ పరిణామంతో గంజి చిరంజీవికి షాక్ ఖిన్నుడయ్యారు. రెడ్డి సామాజికవర్గం ఆడిన పొలి టికల్ గేమ్‌లో తాను పావునయ్యాయన్న ఫీలింగ్‌కు వచ్చారు. అయితే తాను ఇక దూకేశానని.. తనను జగన్ మోసం చేయరని ఒక దింపుడు కళ్లెం ఆశతో ఉ న్నారు. కానీ మంగళగిరిలో గంజి చిరంజీవి నాయకత్వాన్ని వైసీపీ అంగీక రించడం లేదు. ముఖ్యంగా గతంలో తనను ఓడించిన ఆళ్ల ఇపుడు తెరమీదకి రావడం నేపథ్యంలో చిరంజీ వికి తన రాజకీయ భవిష్యత్ పై బెంగపట్టుకునే ఉంటుందని పరిశీలకలు అంటున్నారు. అయితే ఇవన్నీ కేవలం ఊహాగానాలే అని కొట్టి పారేసినా, తాను పోటీ చేస్తున్నానని ఆళ్ల ప్రకటించుకో వడాన్ని జగన్ అడ్డుకోలేదు. ఆళ్ల ప్రకటనను ఖండించనూ లేదు. అయినా ఇంత వరకూ వచ్చేసిన తరువాత ఆళ్ల తానే పోటీ చేస్తానంటూ ప్రకటించడం సీఎం జగన్‌కు కూడా ఇబ్బందికరంగానే మారిందనాలి. బుజ్జగించి, బామాలి ఇప్పుడు కాదురా నాన్నా.. అని గడ్డం పట్టుకుని చెప్పినపుడు ఒకే అనేసి ఇపుడు ఎవరో గిల్లినట్టు మంగళగిరిలో పోటీ చేస్తే తానే చేయాలంటూ ప్రకటనలు చేయడం వైసీపీ నాయకులకు మింగుడు పడటం లేదు. ఇక ఇంటి అల్లుళ్ల పోరు తీర్చినట్టు జగన్ ఇపుడు చిరంజీవిని, ఆళ్లను కూర్చోబెట్టి బుజ్జగించడమే మిగిలింది. అయితే అంత కంటే ముందు మంగళగిరి వైసీపీలో విభేదాలు బట్టబయలై పార్టీ నియోజకవర్గంలో పలుచన అయ్యిందనడంలో సందేహం లేదు. అందుకు తంటా లు పడాల్సింది, లాలిపాటలు పాడాల్సింది కూడా జగన్ మాత్రమే.

# కోటంరెడ్డి.. దారెటు...?



నెల్లూరు, సెప్టెంబర్ 1, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే. వరసగా రెండోసారి గెలిచారు. విద్యార్థి దశలో ఏబీవీపీ నాయకుడిగా పనిచేస్తే.. రాజకీయాల్లో మాత్రం కాంగ్రెస్ నేతగా ఎదిగి.. ఇప్పుడు వైసీపీలో కొనసాగుతున్నారు శ్రీధర్‌రెడ్డి. ప్రజల అటెన్షన్ కోసమో ఏమో.. వినూత్న నిరసనలు చేపడుతుంటారు. విపక్షంలో ఉన్నా.. ఇప్పుడు అధికరపక్షంగా మారినా ఆయనలో ఎలాంటి మార్పు లేదన్నది పార్టీ వర్గాల మాట. 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో మంత్రి పదవి ఆశించారు. కానీ.. ఛాన్స్ దక్కలేదు. మొన్నటి కేబినెట్ పునర్ వ్యవస్థీకరణలోనూ ఆశలు పెట్టుకున్నా నిరాశే ఎదురైంది. కేబినెట్‌లో చోటు ఆశిస్తున్నట్టు ఓపెన్‌గానే చెప్పేశారు శ్రీధర్‌రెడ్డి. కానీ.. జిల్లా నుంచి కాకాణి గోవర్దన్‌రెడ్డికి అవకాశం ఇవ్వడంతో .. మీడియా ముందుకొచ్చి ఎక్కి ఎక్కి ఏడ్చేశారు. పార్టీలో తనకంటే సీనియర్ ఎవరు అని ప్రశ్నలు సంధించారు ఈ ఎమ్మెల్యే. అప్పటి నుంచి రూటు మార్చేసి.. స్వపక్షంలోనే విపక్షంగా మారిపోయారు శ్రీధర్‌రెడ్డి.నేరుగా ప్రభుత్వానికి గురిపెట్టరు. కానీ.. అధికారుల తీరుతో నష్టం జరుగుతోందని శ్రీధర్‌రెడ్డి కస్సుమంటారు. గడువులోగా పనులు జరగకపోతే ఆందోళనకు దిగుతానని హెచ్చరించడం ఆయనకే చెల్లింది. ప్రతి సమావేశంలో ఆయన తీరు గతకంటే కాస్త భిన్నంగా కనిపిస్తోందట. ఆ మధ్య ఉమ్మారెడ్డి గుంటలో డ్రైనేజీ సమస్యపై కాలువలోకి దిగి నిరసన తెలిపారు. అధికారపార్టీ ఎమ్మెల్యేగా ఉంటూ ఇలా రోడ్డెక్కడం.. చిర్రుబుర్రులాడటం వైసీపీ నేతలకు ఇబ్బందిగా మారుతోందట. జడ్పీ సమావేశాలతోపాటు జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశాల్లో విపక్ష పాత్ర పోసిస్తున్నట్టుగా శ్రీధర్‌రెడ్డి వైఖరి ఉ ంటోందట.జగనన్న కాలనీ లేఅవుట్ విషయంలో అధికారిక సమావేశంలోనే కస్సుమన్నారు ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి. మూడునెలల్లో లేఅవుట్ భూమిని చదును చేయకపోతే నిరసన తప్పదని వార్నింగ్ ఇచ్చేశారు. ఇదే కాదు.. నెల్లూరులోని రోడ్లపై ఏర్పడ్డ గుంతలు పూడ్చకపోతే ప్రజలతో కలిసి మున్సిపల్ కార్పొరేషన్‌ను ముట్టడిస్తానన్నారు శ్రీధర్‌రెడ్డి. ఇలా ప్రతి అంశంలోనూ ఇతర వైసీపీ ఎమ్మెల్యేల కంటే భిన్నంగా వెళ్తున్నారు. అధికారులపై విమర్శలు చేస్తున్నట్టు కనిపిస్తున్నా.. శ్రీధర్‌రెడ్డి లక్ష్యం ఇంకేదో ఉందని వైసీపీ నేతలు అనుమానిస్తున్నారట. తన వ్యాఖ్యలతో ప్రభుత్వానికి ఇబ్బందులు వస్తాయని తెలిసినా.. వెనక్కి తగ్గకపోవడంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదంతా రాజకీయంగా మరింత బలపడేందుకు చేస్తున్న ప్రయత్నంగా కొందరు భావిస్తున్నా.. వచ్చే ఎన్నికల్లో సీటు రాదన్న సంకేతాలతో ఏదేదో చేస్తున్నారని వాదించే వాళ్లూ ఉన్నారు. మొత్తానికి స్వపక్షంలో విపక్షంగా మారిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని పార్టీ పెద్దలు ఎలా డీల్ చేస్తారో చూడాలి

# విద్యుత్ షాక్ తో ఓ వ్యక్తి మృతి

నెల్లూరు కావలి నియోజకవర్గం, దగదర్తి మండలం లో కామినేని పాలెం గ్రామ సమీపంలో దక్షిణం వైపు ఉన్న మెట్ట పొలాలలో విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు మృతుని పేరు కామినేని నందయ్య వయసు 55 దు.ఆ రైతు భార్య కాపాడే ప్రయత్నంలో తను కూడా విద్యుత్ షాక్ కు గురియై సృహ తప్పి పడిఉండగా పక్క పొలాల రైతులు చూసి ఆందోళనకు గురయ్యారు వారు వెంటనే దగదర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు సమాచారం అందుకున్న దగదర్తి పోలీస్ హుటాహుటిన ఘటనా స్థలానికిచేరుకొని పరిశీలించారు మృతుని కి ముగ్గురు కుమార్తెలు పొలంలో వైరు చుట్టుతూ ఉండగా ఆకస్మాత్తుగా విద్యుత్ సప్లై రావడంతోఅకాల మరణం చెందాడు ఘటనా స్థలంలో నందయ్య భార్య సమీపంలోపక్కనఉ న్నరైతులు హడావుడిగా పరిగెత్తి సదరు పోలీస్టేదగదర్తిమండలాఎస్ ఐసుమన్ గ్రామస్తులు చెప్పడంతో హుటాహుటిన వారి సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐమృతదేహాన్ని కావలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

# మారుతున్న రాజకీయ సమీకరణలు



విజయవాడ, సెప్టెంబర్ 1, రాజకీయాలలో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరన్నది నానుడి. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో మారుతున్న రాజకీయ సమీకరణాలు ఆ నానుడికి అద్దంపట్టేవిగానే ఉన్నాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. నాలుగేళ్ల కిందట మైత్రీ బంధాన్ని తెంచుకున్న తెలుగుదేశం, బీజేపీలు మళ్లీ దగ్గరవ్వడానికి ప్రయత్నిస్తున్నాయా? ఏపీలో తెలుగుదేశంతో మైత్రి బీజీపీకి తెలంగాణలో రాజకీయంగా లబ్ధి చేకూరుస్తుందా? తెలంగాణ బీజేపీ నాయకత్వం ఏపీలో తెలుగుదేశంతో పార్టీ పొత్తు పెట్టుకోవాలని భావిస్తోంది. ఇదే విషయాన్ని పార్టీ అగ్రనాయకత్వానికి చెప్పిందా? అన్న ప్రశ్నలకు పరిశీలకులు ఔననే సమాధానం ఇస్తున్నారు.తెలంగాణ కమలం పార్టీ అధికారం చేపట్టాలంటే టీడీపీ సహకారం అవసరం అని బీజేపీ అగ్రనాయకత్వం కూడా భావిస్తుండటం వల్లనే ఏపీలో హటాత్తుగా వైసీపీపై బీజేపీ ఉద్దేశపూర్వక దూరాన్ని పాటిస్తోందని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. వినాయకమండపాలకు ఫీజులపై అటు బీజేపీ-ఇటు టీడీపీ సర్కారుపై ఏకకాలంలో దాడి చేయడం ఆ రెండు పార్టీలూ దగ్గర అవుతుందనడానికి సంకేతమని పేర్కొంటున్నారు. అదే కాకుండా బెజవాడలో ముర్ముతో టీడీపీ నేతల భేటీ వద్దంటూ వైసీపీ బీజేపీపై ఎంత ఒత్తిడి తసుకు వచ్చినా వినకుండా ఆమెతో టీడీపీ నేతల భేటీ కి సోము వీర్రాజు వంటి నేతలు స్వయంగా పూనుకోవడాన్ని కూడా ఇందుకు ఉదాహరణగా పరిశీలకులు చూపుతున్నారు. అంతే కాకుండా ఉరుము లేని పిడుగులా హఠాత్తుగా చంద్రబాబుకు 12+12 ఎన్ఎస్‌జీ సెక్యూరిటీ పెంచడం కూడా ఆ రెండు పార్టీలూ దగ్గర అవుతున్నాయనడానికి నిదర్శనమేనని అంటున్నారు. మోదీ-బాబు భేటీ తర్వాతే ఏపీ బీజేపీ వైసీపీ ఎదురుదాడి తీవ్రతను పెంచిందని గుర్తు చేస్తున్నారు. అదే సమయంలో మోడీ, చంద్రబాబు కొన్ని నిముషాల పాటు ముచ్చటించుకోవడాన్ని వైసీపీ వారు జీర్ణించుకోలేకపోవడం కూడా బీజేపీ, తెలుగుదేశం పార్టీల మధ్య సయోధ్య అన్న ఆలోచనే వైసీపీని వణికిస్తోందనడానికి ప్రబల నిదర్శనంగా పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.అన్నిటికీ మించి ఇటీవల అమరావతి మహిళా జేఏసీ ఉ పరాష్ట్రపతిని కలసి, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు ఆయన దృష్టికి తీసుకువెళ్లింది. ఎంపీ గోరంట్ల మాధవ్ అంశంపై ఆయనకు ఫిర్యాదు చేసింది. అయితే ఆ సందర్భంగా ఉపరాష్ట్రపతి చంద్రబాబు దార్శనికతను ప్రశంసిస్తూ చేసిన వ్యాఖ్యలు వైసీపీలో వణుకు పుట్టించాయని చెప్పక తప్పదు.అందుకే మోడీని విమర్శించిన టీడీపీతో బీజేపీ పొత్తు పెట్టుకుంటే అది వాళ్లిష్టం అంటూ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామృష్ణారెడ్డి వ్యాఖ్యానించారని అంటున్నారు. నిజానికి పొత్తులు అన్నది పూర్తిగా రెండు పార్టీలకు సంబంధించిన అంతర్గత వ్యవహారం. ఆ విషయంలో ఎవరైనా ఎందుకు ఉలిక్కిపడాలో, ఎందుకు అభ్యంతరం చెప్పాలో అర్థం కాని వ్యవహారం. ఇక చంద్రబాబుకు తాజాగా ఎన్ఎస్జీ భద్రత పెంపు విషయంలో కూడా వైసీపీ భుజాలు తడుముకుంటోంది. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యంగా తయారవ్వడవే భద్రత పెంపునకు కారణమని ఎవరూ విమర్శలు గుప్పించకపోయినా స్వచ్ఛందంగా వివరణలు ఇచ్చుకుంటోంది. కమలం తీర్థం పుచ్చుకున్న ఇద్దరు నేతల వల్లే చంద్రబాబుకు భద్రత పెంచారని వైసీపీ విమర్శించడం బీజేపీ, తెలుగుదేశం పొత్తుపై ఆ పార్టీలో నెలకొన్న ఆందోళనకు, భయానికీ తార్కానంగా చెబుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో బయోమెట్రిక్ హాజరు

అమరావతి రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో గురువారం నుంచి బయోమెట్రిక్ హాజరు అమలు ప్రారంభమయింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పక్కాగా అమలు చేయండి. అర్హులైన ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందేలా చూడండి. ఆయుష్ డిస్పెన్సరీలను పెంచేందుకు ప్రణాళికలు రూపొందించండి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకోండని అన్నారు.

# మేకను మింగేసిన కొండచిలువ..

## భయాందోళనలో స్థానికులు

అనకాపల్లి జిల్లాలో కొండచిలువ కలకలంరేపింది. నక్కపల్లి మండ లం,చుక్కల వాని లక్ష్మీపురం గ్రామంలో ఏకంగా ఓ మేకను మింగే సింది.కొండచిలువ మేకను మింగేసి ఇబ్బందిపడింది.. కొంతమంది స్థానికులు గుర్తించి కొండ చిలువ ను చంపేశారు.. అనంతరం మేకను బయటకు తీశారు. కొండ చిలువను చూసేందుకు స్థానికులు తరలివచ్చారు.ఈఘటనస్థానికంగాకలకలంరేపింది. ఈ కొండచి లువ ఎక్కడి నుంచి వచ్చిందోనని స్థానికులు టెన్షన్ పడుతున్నారు. మేకను మింగింది కాబట్టి సరిపోయిందని.. అదే చిన్ని పిల్లలు అక్కడే ఉంటే పరిస్థితి ఏంటని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఉద్యోగులకు పక్కా స్కెచ్ వేసే పనిలో జనసేనాని




విజయవాడ, సెప్టెంబర్ 1, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రి పీఠంపై చూడాలని కాపు సామాజిక వర్గం ఆశగా ఎదురుచూస్తోంది. మెగాస్టార్ చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని స్థాపించినప్పుడు కూడా అదే భావించినప్పటికీ.. అది ఫలించలేదు. అయితే అంతే పవర్.. అంతే ప్రజాదరణ కలిగిన పవన్ కల్యాణ్ అయినా ముఖ్యమంత్రి పీఠంపై కూర్చుంటే చూడాలని కాపు సామాజిక వర్గం ఆశిస్తోంది. అటు మెగా పవర్ స్టార్ అభిమానులు సైతం ఆశలు పెట్టుకున్నారు. మరోవైపు పవన్ కల్యాణ్ వచ్చే ఎన్నికల్లో వైసీపీయేతర ప్రభుత్వం వస్తుందంటూ ఢంకా భజాయించి మరీ చెప్తున్నారు. దీంతో పవన్ కల్యాణ్ వ్యూహం.. ఎత్తుగడలుపై పొలిటికల్ సర్కిల్‌లో ఆసక్తికర చర్చ జరుగుతుంది.జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ఇప్పటికే సరైన ఓటు బ్యాంక్ లేదు. కాపు సామాజిక వర్గం నుంచి భారీ మద్దతు ఉన్నప్పటికీ అది పూర్తిస్థాయిలో ఓట్ల రూపంలో మలుచుకోవడంలో విఫలమవుతున్నాడు. ఇలాంటి తరుణంలో సీపీఎస్ ఉద్యమ పోరాటాన్ని ముందుండి నడిపిస్తే వారి ఓట్లు జనసేనకేనని ప్రచారం జరుగుతుంది. మరోవైపు ఇప్పటికే ఉద్యోగులు, ఉపాధ్యాయులు వైసీపీ ప్రభుత్వం పట్ల గుర్రుగా ఉన్నారని ప్రచారం జరుగుతుంది. ఈ విషయం వైసీపీ ప్రభుత్వ పెద్దలకు సైతం తెలుసనని ప్రచారం ఉంది. అయితే ఈ వ్యతిరేకతను క్యాష్ చేసుకునేందుకు పవన్ కల్యాణ్ ఇప్పటికైనా కథన రంగంలోకి దూకితే జనసేన పార్టీకంటూ ఉద్యోగుల ఓట్లు సాలిడ్‌గా పడే అవకాశం లేకపోలేదని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది.వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చను అంటూనే పవన్ కల్యాణ్ గమ్మగా ఉంటున్నారు. వారానికోసారి ప్రెస్‌మీట్ పెట్టడం ఆ తర్వాత సైలెంట్ అయిపోవడం రొటీన్‌గా మారిపోతుంది. అక్టోబర్‌లో యాత్ర మె?దలు పెడతానని అభిమానులు, పార్టీ కార్యకర్తల్లో ఆశలు నింపుతున్న పవన్ కల్యాణ్ చేతికంది వస్తున్న అవకాశాలను వదిలేస్తు?న్నారని ప్రచారం జరుగుతుంది. రాష్ట్రంలో ఉద్యోగులు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారు. ఉద్యోగులు రాజకీయ పార్టీల మద్దతు కోసం వేచి చూస్తు?న్నాయి. ఈ అవకాశాన్ని పవన్ కల్యాణ్ చేజిక్కించుకుంటే ఎంతో లాభపడేవారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ సీపీఎస్ రద్దు అంశాన్ని భుజాన ఎత్తుకుంటే ఖచ్చితంగా నాలుగు లక్షల ఓట్లు తమ ఖాతాలో వేసుకున్నట్లేనని చెప్తున్నారు. పవన్ కల్యాణ్ జనసేన పార్టీ ఆవిర్భావ సభలో సీపీఎస్ రద్దు చేస్తామని ప్రకటించి ఉద్యోగుల్లో ఆశలు నింపారు. అయితే అదే అంశంపై పోరాడే అవకాశం వచ్చినప్పటికీ పవన్ కల్యాణ్ సరిగ్గా స్పందించడం లేదని స్పందించి ఉంటే జనసేన పార్టీ పరిస్థితి వేరేలెవెల్ అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.సీపీఎస్ రద్దు కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగులు గత కొన్నాళ్లుగా రోడ్డెక్కుతున్న పరిస్థితి తెలిసిందే. సీపీఎస్ విధానంపై తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గళమెత్తిన ఉద్యోగులు తీవ్రస్థాయిలో పోరాటాలు చేశారు. అయితే కేంద్రాన్ని ఒప్పించి సీపీఎస్ రద్దు చేసేలా ప్రయత్నిస్తానని నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చినప్పటికీ అవి నెరవేరలేదు. అదే సమయంలో నాటి ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ వైసీపీ అధికారంలోకి వచ్చిన నెలల వ్యవధిలోనే సీపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఉద్యోగస్తులంతా వైసీపీకి గంపగుత్తగా ఓట్లు గుద్ది బాక్స్‌లు బద్దలయ్యేలా ఓట్లు వేశారు. తీరా వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీ అమలు చేయడం సాధ్యంకాక కొన్నాళ్లు వైసీపీ ప్రభుత్వం నీళ్లు నమిలింది. ఆ తర్వాత ఉద్యోగుల నుంచి పెద్దఎత్తున తిరుగుబాటు ఎదురుకావడంతో సీపీఎస్‌పై అవగాహన లేక సీఎం హామీ ఇచ్చారని వైసీపీ నాయకత్వం ప్రకటించింది.ఆ తర్వాత సీపీఎస్‌కు బదులు జీపీఎస్ విధానాన్ని తెరపైకి తీసుకువచ్చింది. అయితే ఉద్యోగ సంఘాలు మాత్రం జీపీఎస్‌కు ససేమిరా అంటున్నారు. తమకు సీపీఎస్ రద్దు చేయాల్సిందేనని పట్టుబడుతున్నారు. గతంలో చలో విజయవాడతో ప్రభుత్వానికి ఉద్యోగులు తమ ప్రతాపం ఏంటో చూపించారు. తాజాగా సెప్టెంబర్ 1న చలో విజయవాడ మరో మిలియన్ మార్చ్‌కు ఏపీసీపీఎస్ఈఏ పిలుపునిచ్చింది. అయితే ఉపాధ్యాయులపై పోలీసులు ఉక్కుపాదం మోపడం..బైండోవర్ కేసులు పెట్టడంతో ఏపీసీపీఎస్ఈఏ వాయిదా వేసింది. సెప్టెంబర్ 11కు పోస్ట్ పోన్ చేసింది.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సీపీఎస్ రద్దు అంశంపై ఉ పాధ్యాయ, ఉద్యోగ సంఘాలు పెద్దఎత్తున పోరాటం చేశాయి. అయినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.

# గ్రామ గ్రామాన వెలసిన బొజ్జ గణపయ్య......

కమాన్ పూర్ కమాన్ పూర్ రామగిరి పారిశ్రామిక ప్రాంతం గోదావ రిఖని 8 కాలనీ ప్రాంతాల్లో బొజ్జ గణపయ్యలు ప్రతిష్ట చేశారు. తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలు నిర్వహించి పూజా కార్యక్రమాలను చడం జరుగుతుంది. ఆయా గ్రామాల్లో వాడవాడల్లో గణపతి విగ్రహాలనుభారీఎత్తుననెలకొల్పారు.నిత్యపూజలు అందుకో నున్న గణపతి మహరాజులు. మండపాల వద్ద భక్తులతో సందడి నెలకొంది గణేశుని పాటలతో మారు మోగుతున్నాయి. పారిశ్రామిక ప్రాంతమైన ప్రజలు పెద్ద ఎత్తున గణేశులను ఏర్పాటు చేశారు. ఆయా గణేశులను తొమ్మిది రోజులు అనంతరం మంథని గోదావరిఖని గోదావరి నదికి రామగిరి మండలం కమాన్పూర్ మండలాల గణేష్లను గుండారం రిజర్వాయర్లో నిమజ్జనం చేస్తారు. అలాగే గుండారం రిజర్వాయర్ వద్ద నిమజ్జనం కొరకు సింగరేణి సంస్థ వారు ఓసిపి వన్ నుండి పెద్ద క్రేన్ ను సమకూరుస్తారు

# త్రివర్ణ గణపతి

కాకినాడ పర్యావరణాన్ని పరిరక్షించే విధంగా పెదపూడి మండలం రామేశ్వరం గ్రామంలో గ్రామ సర్పంచ్ కొటికలపూడి చినబాబు., శ్రీ త్రివర్ణ గణపతి , వరి ధాన్యాలతో గణనాధులను ఏర్పాటు చేయడం అభినందనీయమని అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు .తూర్పుగోదావరి జిల్లా పెదపూడి మండలం రామేశ్వరం గ్రామంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు అత్యంత ఘనంగా ప్రారంభం అయ్యాయి . గ్రామ సర్పంచ్ కొటికలపూడి చినబాబు ఆధ్వర్యంలో గత 40 ఏళ్ళుగా గ్రామంలో గణపతి నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి . ఈ ఏడాది కూడా సర్పంచ్ కొటికలపూడి చినబాబు ఆధ్వర్యంలో । గణపతి మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసారు . దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారీగా త్రివర్ణ గాజుల వినాయకుడిని , వరి ధాన్యంతో వినాయకుడ్ని కూడా ఏర్పాటు చేసారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అనపర్తి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు . ముందుగా శ్రీ గణపతి ఆలయంలో స్వామివారిని ఎమ్మెల్యే దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం నవరాత్రుల మండపంలో ఏర్పాటు చేసిన త్రివర్ణ గణపతి మహోత్సవాలను ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి రిబ్బన్ కట్ చేసి దర్శనంను ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడారు . అలాగే గ్రామస్తులు , ప్రముఖ న్యాయవాది , కొటికలపూడి సత్యశ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో 40 ఏళ్ళుగా చినబాబు ఆధ్వర్యంలోనే గణపతి నవరాత్రిమహోత్సవాలు జరుగుతున్నాయన్నారు . త్రివర్ణ గణపతి మండపంలో ముమ్మిడి రవిశంకర్ , చాందినీ దంపతులచే స్వామివారికి కలశ స్థాపనను అర్చకులు ఘనంగా జరిపించారు . ఈ కార్యక్రమంలో కొటికలపూడి గణేష్ , శివాలయం చైర్మన్ గంగుమళ్ళ ఈశ్వర వెంకట సుబ్రహ్మణ్యం , గుండా ఈశ్వరరావు , పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు .

# ఘనంగా ధ్వజారోహణం

కాణిపాకం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈరోజు కాణిపాకం ఆలయంలో ధ్వజారోహణం నిర్వహించారు. ఉదయం స్వామివారి మూల విరాట్ కు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి స్వామివారి విగ్రహానికి చందలంకరణ చేసి వివిధ పూలతో అలంకరించారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద ఆలయ. అర్చకులు, వేద పండితులు మూషిక పటానికి పూజలు చేసి వేద మంత్రోచాల నడుమ మూషిక పటాన్ని ఎగుర వేసి ముక్కోటి దేవతలను స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం పంపి బ్రహ్మోత్సవాల కు అంకురార్పణ చేశారు.

# ఎమ్మిగనూరు లో వినాయక విగ్రహాల నిమజ్జన ప్రదేశాలను పరిశీలించిన కర్నూలు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్



కర్నూలు సెప్టెంబరు 01 -: ఎమ్మిగనూరు పట్టణం, ఎమ్మిగనూరు రూరల్ లో శుక్రవారం జరిగే వినాయక నిమజ్జనం జరిగే ప్రదేశాన్ని, వినాయక విగ్రహాలు ఊరేగింపుగా నిమజ్జనానికి వెళ్లే దారులను కర్నూలు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐపియస్ గురువారం పరిశీలించారు. ఇందులో భాగంగా ఆదోని రోడ్డులోని ఒ.ఒ.అ కాలువ దగ్గర వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ పరిశీలించారు. పోలీసు అధికారులకు , ఇతర శాఖల అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. వినాయక నిమజ్జన ఘట్టాన్ని ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ తోపాటు, మునిసిపాలిటి, రెవెన్యూ, విద్యుత్ , అగ్నిమాపక శాఖలతో సమన్వయం చేసుకుని బ్యారీకేడింగ్, క్రేన్లు, ఈతగాళ్లను, లైటింగ్ ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా, ప్రజలకు అసౌకర్యం కలగకుండా సరిపడ పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో ఎటువంటి అపశ్రుతులు , పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఆదోని డిఎస్పీ వినోద్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఎం ఆర్ ఓ జయన్న , ఎమ్మిగనూరు సిఐలు మంజునాథ్ , మధుసుధన్ రావు లు ఉన్నారు.



## వినాయక విగ్రహాలను సందర్శించి , ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన కర్నూలు ఎంఎల్ఏ హాఫీజ్ ఖాన్



కర్నూలు సెప్టెంబరు 01 -: కర్నూలు నగరంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన వినాయక విగ్రహలను సందర్శించి , కర్నూలు ప్రజలకు స్థానిక శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్‌శుభాకాంక్షలు తెలిపారు. కర్నూలు పాతబస్తీలోని పవిత్ర తుంగభద్రానది తీరాన రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద 55 అడుగుల పర్యావరణహిత భారీ గణనాథుడుని కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రాఘవేంద్ర స్వామి సన్నిధిలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి వినాయక భక్త బృందం ఏర్పాటు చేస్తున్న ఈ విగ్రహం , సుమారు 25 లక్షల వ్యయంతో , కలకత్తా నుంచి వచ్చిన కార్మికులు 2 నెలలుగా శ్రమించి తయారు చేసిన వినాయక విగ్రహం కర్నూలుకు ప్రత్యేకతగా నిలిచిందని అన్నారు ... ఇక్కడ ప్రజలు కూడా అన్నదమ్ముల్లా ఇక్కడ కలిసి మెలసి వినాయక చవితి ఘనంగా జరుపుకోవటం , ముందు నుంచి ఇక్కడ నిమజ్జనం వరకూ ప్రతి పనిలో అందరం ఒక్క కుటుంబం మాదిరి పాలుపంచుకుంటూ ముందుకు సాగుతున్న తీరు చూస్తుంటే దేశ ఐక్యతకు నిలువిటి అద్దంలా ఉంటుందని , ముందు ముందు కాలంలో కూడా ఇలాగే ఘనంగా జరుగుతుంది అని తెలిపారు.



# ఆటో , వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్ లు , ఆర్సీలు త్వరతగతిన వాహన యజమానులకు అందేలా చూడండి



### కర్నూలు జిల్లా ఉప రవాణా కమిషనర్ శ్రీధర్ కి వినతి పత్రం ఇచ్చిన సిఐటియు నాయకులు

కర్నూలు సెప్టెంబరు 01 -: చాలా రోజులుగా నాన్ ట్రాన్స్పోర్ట్ కు సంబంధించిన వాహనాల ఆర్సిలు, ఆటో ట్రాన్స్పోర్ట్ వాహనాలకు సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్, రెన్యువల్స్ చేయించుకున్న వారికి నెలలఅవుతున్న స్మార్ట్ కార్డ్స్ అందడం లేదని , లైసెన్సులు అందకపోవడం వల్ల అనేకమంది వాహన యజమానులు ఆటో డ్రైవర్లు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పై సమస్యలు పరిష్కరించాలని ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు కర్నూలు న్యూ సిటీ కమిటీ గురువారం రోజు డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీధర్ ని కలవడం జరిగింది. అనంతరం సిఐటియు న్యూ సిటీ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె ప్రభాకర్ ఆటో యూనియన్ న్యూ సిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎస్. హుస్సేన్ వలి. బి. రాధాకృష్ణలు. మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు లైసెన్సులు , డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్స్ కోసం ఆర్టిఏ కార్యాలయాలకు వచ్చి టెస్టులో పాస్ ఆయన వెంటనే వారం లోపల లైసెన్సులు ఇంటికి చేరేవని అయితే ఈ మధ్యకాలంలో నెలల తరబడి అయిన డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సిలు ఇంటికి రావడం లేదని పోస్ట్ ఆఫీసులచుట్టూ తిరిగిన లైసెన్సులు పొందలేకపోతున్నారని వారన్నారు. అలాగే నూతన వాహన రిజిస్ట్రేషన్ నాన్ ట్రాన్స్పోర్ట్ వాహన యజమానులు కూడా వాహనాల రిజిస్ట్రేషన్ చేయించుకుని వెళతారని వాహనాలకు సంబంధించిన ఆర్ సి , డ్రైవింగ్ లైసెన్స్ సంబంధించిన డ్రైవింగ్ లైసెన్స్ కార్డ్స్ వారం లోపల వారి ఇళ్లకు పోస్టు ద్వారా చేరేవని ఈ మధ్యకాలంలో నెలల తరబడి అవుతున్న లైసెన్స్ కార్డులు ఆర్సిలు ఇళ్లకు చేరడం లేదని పోస్ట్ ఆఫీస్ ల చుట్టూ ఆర్టిఏ కార్యాలయం చుట్టూ తిరిగిన కార్డు చేతికి అందడం లేదని వారన్నారు. దీనివల్ల లైసెన్స్ ఉండి కూడా లైసెన్సు లేనట్లు పోలీసు అధికారులు వేసే ఫైన్లకు గురికావాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ఆటో డ్రైవర్లకు వాహన యజమానులు ఇబ్బందులకు గురి కావలసి వస్తుందని వారన్నారు. లైసెన్సులు ఇంటికి రాని కారణంగా తిరిగి కార్యాలయానికి వచ్చి కలిస్తే పోస్టల్ ద్వారా ఇంకా రిటన్ మాకు రాలేదని చెప్పడం జరుగుతుందని అన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు ఆర్సిలు పొందడానికి ప్రభుత్వ నిబంధనలు పాటించి చలానాలు చెల్లించిన లైసెన్సులు సమయానికి చేరకపోవడం సరి కాదన్నారు. తక్షణమే డ్రైవింగ్ లైసెన్సు అందేలా చూడాలని వారు నతి పత్రం ద్వారా తెలియజేశారు. అనంతరం డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శ్రీధర్ మాట్లాడుతూ మీరు చెబుతున్నది వాస్తవమని , లైసెన్సులకు సంబంధించిన స్మార్ట్ కార్డ్స్ ప్రింటింగ్ అయిన వెంటనే వారికి పంపుతున్నామని సంబంధించిన స్మార్ట్ కార్డ్స్ అందుబాటులో లేకపోవడం వల్ల ఆలస్యం అవుతుందని సంబంధిత పోస్టల్ , రవాణా పోలీస్ అధికారులతో ఈ విషయాన్ని చర్చించి డ్రైవింగ్ లైసెన్స్ లు ఆర్సీలు త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఆటో యూనియన్ న్యూ సిటీ ఉపాధ్యక్షులు పి. మాలిక్ బాషా, బి టి ఆర్ నగర్ మాలిక్ భాష, ఆనంద్ ,మధు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనం సందర్భంగా ఆత్మకూరు సబ్ డివిజన్ లో వినాయక ఘాట్ ల ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ కె. రఘువీర్ రెడ్డి ఐపీఎస్





నంద్యాల సెప్టెంబరు 01నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె. రఘువీర్ రెడ్డి ఎఖూ గారు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఆత్మకూరు సబ్ డివిజన్ లోని వినాయక ఘాట్ లో ఏర్పాట్లను పరిశీలించారు. ఇప్పటికే వినాయక ఘాట్లో వినాయక నిమజ్జనాలు జరుగుతున్న సందర్భంలో జిల్లా ఎస్పీ గారు పోలీసు అధికారులకు వినాయక నిమజ్జనం సందర్భంగా ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక ఘాట్ చుట్టూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు.

# రామ్ కు బోయపాటి కొత్త కండీషన్!



ఉస్తాద్ రామ్ భారీ అంచనాలు పెట్టుకున్న మూవీ 'ది వారియర్'. తమిళ దర్శకుడు ఎన్. లింగుస్వామి దర్శకత్వం వహించారు. రన్ పందెంకోడి వంటి బ్లాక్ బస్టర్ లని అందించిన డైరెక్టర్ కావడంతో తనతో సినిమా అంటే కచ్చితంగా బ్లాక్ బస్టర్ గ్యారంటీ అనే నమ్మకంతో రామ్ చేసిన ఈ మూవీ రియాలీటీకి వచ్చే సరికి ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయింది. ఒక విధంగా చెప్పాలంటే హీరో రామ్ కు ఆయన అభిమానులకు బిగ్ షాక్ ఇచ్చింది. భారీ విజయాన్ని అందిస్తుందని భారీ అంచనాలు పెట్టుకున్న 'ది వారియర్' ఊహించని షాక్ ఇవ్వడంతో రామ్ ప్రస్తుతం బోయపాటి శ్రీను ప్రాజెక్ట్ పై దృష్టిపెట్టాడు. 'ది వారియర్' ప్రొడ్యూసర్ శ్రీనివాస చిట్టూరి ఈ ప్రాజెక్ట్ ని నిర్మించబోతున్నారు. ఇటీవలే లాంఛనంగా పూజా కార్యక్రమాలు జరుపుకున్న ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కాబోతోంది. హైవోల్టేజ్ యాక్షన్ డ్రామాగా సెట్స్ పైకి రానున్న ఈ మూవీ కోసం దర్శకుడు బోయపాటి శ్రీను కండీషన్స్ పెడుతున్నారట. తన సినిమాల్లో హీరోపై హెవీ యాక్షన్ సీన్స్ ని తెరకెక్కించిన హీరోని ఫెరోషియస్ గా ప్రజెంట్ చేసే బోయపాట అందుకు తగ్గట్టుగా మేకోవర్ వుండాలని సినిమా ప్రారంభానికి ముందే కండీషన్స్ పెడుతుంటారు. తన సినిమాలో హీరో మరింత ఫిట్ నెస్ తో వుండాలని భావించే బోయపాటి శ్రీను ఈ మూవీ విషయంలోనూ హీరో రామ్ కు ఓ కండీషన్ పెట్టారట. స్క్రిప్ట్ డిమాండ్ మేరకు రామ్ ఈ మూవీ కోసం బరువు పెరగాలట. దాదాపు 11 కేజీల వరకు బరువు పెరగాలని బోయపాటి సూచించారట. దీంతో ప్రస్తుతం రామ్ బరువు పెరుగుతున్నట్టుగా తెలుస్తోంది. పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా తెరకెక్కనున్న ఈ మూవీ కావడం.. ఎలాగైనా ఈ సినిమాతో భారీ బ్లాక్ బస్టర్ ని సొంతం చేసుకోవాలనే గట్టి నమ్మకంతో వుండటంతో హీరో రామ్..దర్శకుడు బోయపాటి చెప్పిన విధంగా బరువు పెరుగుతున్నాడట. అంతే కాకుండా సినిమాలో రామ్ ద్విపాత్రాభినయం చేస్తుండటం మేకోవర్ విషయంలో రెండు పాత్రల్లో భిన్నంగా కనిపించాలనే ఆలోచన వల్లే రామ్ బరువు పెరుగుతున్నారట. బోయపాటి శ్రీను 'అఖండ'తో బ్లాక్ బస్టర్ హిట్ ని సొంతం చేసుకుని మంచి ఫామ్ లోకి వచ్చారు. అదే ఫామ్ తో ఈ సినిమాని బ్లాక్ బస్టర్ గా మలచడం ఖాయమని రామ్ బలంగా నమ్ముతున్నారట. ఆ కారణంగానే బోయపాటి కండీషన్ లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తూ తనకు ఎలా కాలంటే అలా రెడీ కావడానికి రామ్ ఏ విషయంలోనూ అడ్డు చెప్పడం లేదని చెబుతున్నారు. ఇదిలా వుంటే బోయపాటి శ్రీను కూడా ఈ మూవీతో పాన్ ఇండియా వైడ్ గా బ్లాక్ బస్టర్ ని అందించి తాను కూడా రేసులో వున్నాననే సంకేతాల్ని అందించాలనే పట్టుదలతో వున్నాడని ఇన్ సైడ్ టాక్.

# బాలయ్య 107 ఆన్ సెట్ ఇంట్రెస్టింగ్ ఫోజ్

నందమూరి బాలకృష్ణ ప్రస్తుతం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తన 107వ సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమాకు సంబంధించిన చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది. సినిమాలో బాలయ్య ఎలా ఉండబోతున్నాడు అనే విషయంలో దర్శకుడు క్లారిటీ ఇస్తూ పోస్టర్స్ ను కూడా విడుదల చేయడం జరిగింది. తాజాగా మరో స్టిల్ ఎన్ బీ కే 107 సెట్స్ నుండి వచ్చింది. బాలకృష్ణ తో ప్రముఖ సినిమాటోగ్రఫర్ రిషి పంజాబీ తీసుకున్న ఈ ఫోటో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ ఫోటోలో బాలయ్య సింపుల్ గా చెక్స్ షర్ట్ వేసుకుని టోపీ ధరించి సింపుల్ అండ్ స్వీట్ గా ఉన్నాడంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోను షేర్ చేసినందనుకు గాను రిషి పంజాబీ కి నందమూరి అభిమానులు కృతజ్ఞతలు చెబుతూ ఫోటోను షేర్ చేస్తున్నారు. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణ ఇప్పటికే పూర్తి అవ్వాల్సి ఉన్నా కూడా టాలీవుడ్ నిర్మాతలు తమ ఇబ్బందుల పరిష్కారం కోసం బంద్ పాటించిన విషయం తెల్సిందే. నిర్మాతల బంద్ కారణంగా బాలయ్య సినిమా కాస్త ఆగస్టు లో పూర్తి అవ్వాల్సింది సెప్టెంబర్ కు వాయిదా పడింది అంటూ సమాచారం అందుతోంది. బాలయ్య ఈ సినిమా ను సెప్టెంబర్ లో ముగించి వెంటనే అన్ స్టాపబుల్ మరియు అనిల్ రావిపూడి సినిమా యొక్క షూటింగ్ లో పాల్గొనబోతున్నాడు. ప్రస్తుతం వరుసగా ప్రాజెక్ట్ లతో బాలయ్య బిజీ బిజీగా ఉండబోతున్నారు. ఈ సినిమా ను ఇదే ఏడాది దసరా లేదా దీపావళికి విడుదల చేయాలని అభిమానులు కోరుకుంటున్నారు. గోపీచంద్ మలినేని కూడా అదే ప్రయత్నంలో ఉన్నట్లుగా సమాచారం అందుతోంది.



# ఏడీల క్రియేటివిటీని క్యాష్ చేసుకుంటున్నారా?

ఇండస్ట్రీతో పాటు అనేక రంగాల్లో ఒకరి క్రియేటివిటీని మరొకరు కొన్నిదశాబ్దాలుగా క్యాష్ చేసుకుంటూ ప్రపంచం ముందు విజేతలుగా క్రియేటర్స్ గా నిలుస్తున్నారు. ఈ తంతు సినీ ఇండస్ట్రీలో మరీ ఎక్కువగా కనిపిస్తూ వస్తోంది. చాలా మంది రైటర్లకు డైరెక్టర్లకు ఘోస్ట్ రైటర్లుగానూ వర్క్ చేస్తూ డబ్బులు ఇస్తాం.. కానీ పేరు ఇవ్వం.. ఆ స్థానంలో మా పేరు వేసుకుంటామంటూ ఓ పెన్ గానే కొంత మంది క్రియేటర్లని వాడుకుంటున్నారు. డబ్బు అవసరం కాబట్టి చేసేది లేక చాలా మంది రైటర్లు ఘోస్ట్ రైటర్లుగా ఎంతో మంది స్టార్ డైరెక్టర్లు స్టార్ రైటర్లకు పని చేస్తూ చీకట్లోనే మిగిలిపోతున్నారు. కొంత మంది ఆ చీకట్లోంచి బయటికి వచ్చి దర్శకులుగా మారుతుంటే మరి కొంత మంది ఇప్పటికీ చికట్లోనే వుంటూ పలువురు స్టార్ డైరెక్టర్లకు కీలకంగా నిలుస్తూ వారి ఎదుగుదలకు పరోక్షంగా కారణం అవుతున్నారు. గంతంలో 'సింహా' మూవీకి కథని కొరటాల శివ అందిస్తే డబ్బులు ఇచ్చేశాక ఆ కథ నాదే అందుకే నా పేరే వేసుకుంటానని స్టార్ డైరెక్టర్ అనిపించుకున్న బోయపాటి శ్రీను బాహాటంగానే వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు కొంత మంది స్టార్ డైరెక్టర్లు ఏడీలని అడ్డంపెట్టుకుని బండి లాగించేస్తున్నారట. ఇదే విషయం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారుతోంది. సెట్ లో ఇప్పటికీ పూర్తి స్థాయి ఫుల్ బౌండ్ స్క్రిప్ట్ తో అడుగుపెట్టని స్టార్ డైరెక్టర్లున్నారంటే ఎవరూ నమ్మరు కానీ ఇది పచ్చినజం అని ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తోంది. ఇటీవల మెగాస్టార్ చిరంజీవి కొంత మంది దర్శకులు సెట్ లో సీన్ లు రాస్తూ వుంటారని చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. దాని వల్లే సినిమాల ఫలితాలు తారుమారవుతున్నాయని మెగాస్టార్ చిరంజీవి వెల్లడించిన విషయం తెలిసిందే. ఇదిలా వుంటే సెట్ లో స్క్రిప్ట్ ఇంప్రువైజేషన్ అంతా ఏడీలదే అని చెబుతున్నారు. చాలా వరకు ఇంగ్లీష్ హిందీపై తో పాటు రచనా శైలిలో మంచి పట్టున్న వారినే పక్కన పెట్టుకుంటూ స్టార్ డైరెక్టర్లు వారి చేతే కీలక ఘట్టాల ఇంప్రువైజేషన్స్ చేయిస్తుంటారట. డైరెక్టర్ వద్ద మంచి మార్కులు పడాలన్న ఉద్దేశ్యంతో చాలా మంది ఏడీలు చేసేది లేక బెస్ట్ సీన్ లని రాస్తుంటారట. అలా రాసిన సీన్ లతో బెస్ట్ అనిపించుకుంటూ స్టార్ డైరెక్టర్స్ బండి లాగించేస్తున్నారనే కామెంట్ లు వినిపిస్తున్నాయి. ఇక ఓ స్టార్ డైరెక్టర్ అయితే హాలీవుడ్ సినిమాల కోసం పది మంది టీమ్ ని పెట్టుకుని మరీ ప్రతీ మూవీలోని బెస్ట్ సీన్ లని ఏడీల ద్వారా పిక్ చేయించి ఆ సీన్ లని తెలుగు నేటివిటీకి అనుగుణంగా వారి చేతే మార్పించేసి ఫైనల్ గా ఓ స్క్రిప్ట్ ని రెడీ చేయించడం అలా రెడీ చేయించిన స్క్రిప్ట్ లతో సినిమాలు చేయడం.. అవి అన్నీ కుదిరితే బ్లాక్ బస్టర్ లు కావడం మిస్ ఫైర్ అయితే భారీ డిజాస్టర్ లు గా మారడం జరుగుతోందని గత కొంత కాలంగా ఏడీల క్రియేటివిటీతో కొంత మంది దర్శకులు బండి లాగించేస్తున్నారని కామెంట్ లు వినిపిస్తున్నాయి.




# కోహ్లీకి హాంగ్ కాంగ్ జట్టు స్పెషల్ గిఫ్ట్.. థాంక్యూ విరాట్ అంటూ! ఫిదా అయిన 'కింగ్'!




సమకాలీన క్రికెటర్లలో భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లికి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనదైన శైలితో అనేకానేక అద్భుత ఇన్నింగ్స్‌తో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నాడు ఈ టీమిండియా మాజీ కెప్టెన్. అంతర్జాతీయ కెరీర్‌లో 70 సెంచరీలు నమోదు చేసి.. పరుగుల యంత్రంగా పేరుగాంచాడు. బ్యాటర్‌గా.. కెప్టెన్‌గా తనదైన ముద్ర వేసి టీమిండియా ముఖ చిత్రంగా మారిన కోహ్లి ఆటకు ప్రత్యర్థి జట్టు ఆటగాళ్లు సైతం ఫిదా అవ్వాల్సిందే!కానీ, గత కొన్నిరోజులుగా కోహ్లి తన స్థాయికి తగ్గట్లు రాణించలేక విమర్శల పాలైన విషయం తెలిసిందే. కనీసం అర్ధ శతకం కూడా నమోదు చేయలేక విమర్శకుల నోటికి పనిచెప్పాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఆసియా కప్-2022లో భాగంగా హాంగ్ కాంగ్ మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ సాధించాడు కోహ్లి. పసికూనే అయినా హాంగ్ కాంగ్ బౌలర్లు.. భారత ఓపెనర్లు కేఎల్ రాహుల్(36), రోహిత్ శర్మ(21)ను తక్కువ స్కోరుకే కట్టడి చేయగలిగారు. ఈ క్రమంలో వన్‌డౌన్ బ్యాటర్ విరాట్ కోహ్లి (44 బంతుల్లో 59 పరుగులు నాటౌట్), సూర్యకుమార్ యాదవ్(26 బంతుల్లో 68 నాటౌట్) అర్ధ శతకాలతో మెరిసి టీమిండియా భారీ స్కోరు చేయడంలో.. తద్వారా హాంగ్ కాంగ్‌పై విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఇదిలా ఉంటే కోహ్లి ఇలా తిరిగి ఫామ్‌లోకి రావడంతో అభిమానులు ఖుషీ అవుతున్నారు. ఈ నేపథ్యంలో కోహ్లి ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేసిన ఓ ఫొటో వైరల్ అవుతోంది. తమ అభిమాన ఆటగాడు కోహ్లి పట్ల ప్రేమను చాటుకుంది హాంగ్ కాంగ్ జట్టు. "విరాట్.. ఓ తరానికి స్ఫూర్తిదాతగా నిలిచినందుకు ధన్యవాదాలు. మేము ఎల్లప్పుడూ నీతోనే ఉంటాము. నీకు మద్దతుగా నిలుస్తాము. రాబోయే రోజుల్లో నువ్వు మరిన్ని గొప్ప ఇన్నింగ్స్ ఆడాలి. ప్రేమతో.. టీమ్ హాంగ్ కాంగ్" అంటూ తమ జెర్సీపై రాసి కోహ్లికి పంపింది. ఇందుకు స్పందించిన కోహ్లి.. "మీ ఆత్మీయతకు ధన్యవాదాలు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**